www.prajanaava.in
Telugu Daily
# ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
పేజీలు : 08 | వెల : 5.00

ప్రజానావ పాఠక మహాశయులకు విజ్ఞప్తి
తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి!
వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
☎ : 99484 33277 / 7288825681

Published from: Karimnagar, Circulated to: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad
హైదరాబాద్ | సంపుటి : 2 | సంచిక : 80 | శనివారం | 31 ఆగస్టు 2024



నాలుగోసారీ
## విజయం మాదే
### 2029 ఎన్నికల్లోనూ గెలిచి చూపిస్తాం
### గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్‌లో మోదీ సంచలన వ్యాఖ్య

**ముంబయి :**
2029 లోక్‌సభ ఎన్నికల్లో వరుసగా నాలుగోసారి విజయం సాధించి రికార్డు సృష్టిస్తామని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో భాజపా పూర్తి మెజార్టీ సాధించలేదని, దాంతో తాను ప్రజాదరణ కోల్పోయానని కొందరు రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారని అన్నారు. గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్‌లో పాల్గొన్న మోదీ.. 2029 ఎన్నికల్లో మళ్లీ విజయం సాధిస్తామని పేర్కొన్నారు. 'ఇది ఐదో గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్. 2029లో జరిగే సమావేశాలకూ వస్తాను. గతంలో భారత్‌కు వచ్చే విదేశీ అతిథులు ఇక్కడి సంస్కృతిక వైవిధ్యాన్ని చూసి ఆశ్చర్యపోయేవారు. కానీ, ప్రస్తుతం మాత్రం ఫిన్‌టెక్ పురోగతి చూసి ఆశ్చర్యపడుతున్నారు' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

మిగతా 2 లో




# పర్యాటకులను ఆకట్టుకునేందుకు
# కొత్త పాలసీలు
## హైదరాబాద్‌లో మరో జూ పార్క్

- అనంతగిరిలో నేచర్ వెల్ నెస్ సెంటర్
- ఫోర్త్ సిటీలో వెయ్యి ఎకరాల హెల్త్ హబ్
- టీటీడీ తరహాలో యాదగిరిగుట్ట ఆలయ బోర్డు
- రామప్ప గుడి ఆకృతిలో కీసరగుట్ట ఆలయ పునర్నిర్మాణం
- పర్యాటకులను ఆకట్టుకునేందుకు కొత్త పాలసీలు
- హెల్త్, ఎకో, టెంపుల్ టూరిజంపై ప్రత్యేక ఫోకస్
- స్పీడ్ ప్రాజెక్టుల సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ బ్యూరో, ప్రజానావ:** రాష్ట్రంలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి కొత్త విధానాన్ని రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. టూరిజంలో ముందంజలో ఉన్న ఇతర రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాలను తెలుసుకోవాలని, వాటిలో మెరుగైనవి, మన రాష్ట్రానికి అనువు గా ఉన్న వాటిని అనుసరించాలని సూచించారు. స్పీడ్ (స్మార్ట్ ప్రోయాక్టివ్ ఎఫిషియెంట్ అండ్ ఎఫెక్టివ్ డెలివరీ) సమీక్షలో భాగంగా శుక్రవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టూరిజం అభివృద్ధి ప్రాజెక్టులపై అధికారులతో సమావేశమయ్యారు. పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, టూరిజం డెవల ప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, టూరిజం ముఖ్య కార్యదర్శి వాణి ప్రసాద్, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి

మిగతా 2 లో


## మహిళల భద్రతకు మరింత కఠినంగా చట్టాలు
కోల్‌కతా ఘటన నేపథ్యంలో రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్య



3 లో

## అనుమతులు లేకుండా జన్వాడ ఫామ్‌హౌస్ నిర్మాణం
3 లో

- నిర్ధారణకు వచ్చిన పంచాయతీ అధికారులు
- త్వరలోనే నోటీసులు ఇచ్చే అవకాశం?





## ప్రతిపక్షంపై కక్షతో అభివృద్ధికి అడ్డు

- 9 నెలలుగా అభివృద్ధి నిరోధక ఎజెండా
- స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్స్ నిలిపివేత
- ట్విట్టర్ వేదికగా హరీశ్ రావు విమర్శలు

3 లో

## సుప్రీంకోర్టుకు సీఎం రేవంత్ బేషరతుగా క్షమాపణ
న్యాయవ్యవస్థపై అత్యంత గౌరవం ఉంది: ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి

3 లో



## రుణమాఫీ అమలులో ప్రభుత్వం విఫలం
ఎంపీ ధర్మపురి అర్వింద్



3 లో

## నిండుకుండలా సాగర్ జలాశయం
26 గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల

3 లో



## ఉత్తమ్ కుమార్ రెడ్డి సీఎం అవుతారు

- నా నాలుకపై నల్లటి మచ్చలు ఉన్నాయి.. ఏమి అంటే అది జరిగి తీరుతుంది
- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి షాకింగ్ కామెంట్స్

2 లో

## త్వరలో భారత్ డోజో యాత్ర

- మార్షల్ ఆర్ట్స్‌ను యూత్‌కు పరిచయం చేసే లక్ష్యం
- వీడియో షేర్ చేసిన రాహుల్ గాంధీ

2 లో





## సింగరేణి కార్మికులకు శుభవార్త
2,364 మంది బదిలీ వర్కర్ల పోస్టుల క్రమబద్ధీకరణ

2 లో



## పేదల ఇళ్లపైకి బుల్‌డోజర్లు

- పాలమూరులో రోడ్డునపడ్డ 75 కుటుంబాలు
- వెంటనే ఆపాలని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేకు కేటీఆర్ సూచన

2 లో

## కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ విలీనం ఖాయం
### మరోమారు జోస్యం చెప్పిన బండి

**హైదరాబాద్ బ్యూరో, ప్రజానావ:** బీఆర్ఎస్, కాంగ్రెస్ విలీనం ఖాయమని, త్వరలోనే అమెరి కాలో అప్పగింతలు కాబోతున్నాయని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపించారు. అందుకే 38 మంది ఎమ్మెల్యేలున్నా బీఆర్ఎస్ రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేయకుండ పరోక్షంగా కాంగ్రెస్ కు సపోర్ట్ చేసిందని చెప్పారు. బీజేపీ కవితకు బెయిల్ ఇప్పిం చిందంటూ కాంగ్రెస్ ఆరోపిస్తోందని, సుప్రీంకోర్టుకు, బీజేపీకి ఏం సంబంధమని బండి ప్రశ్నించారు. సుప్రీంకోర్టును ధిక్కరించేలా కాంగ్రెస్ వ్యాఖ్యలున్నాయి. అందుకే కోర్టు హెచ్చరించిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంతో తమ పార్టీ కార్యకర్తలు కొట్లాడితేనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని గడీల బద్దలు కొట్టిన చరిత్ర బీజేపీదేనని బండి సంజయ్ అన్నారు.



# నాలుగోసారీ విజయం మాదే

(మొదటిపేజీ తరువాయి)

ఈ సందర్భంగా విపక్షాలపైనా ప్రధాని మోదీ విరుచుకుపడ్డారు. గ్రామాల్లో ఇంటర్నెట్, విద్యుత్ కనెక్షన్లు లేవని, దేశ పురోగతి గురించి అనేక మంది అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని మండిపడ్డారు. అయినప్పటికీ.. గత దశాబ్ది కాలంలో భారత్ గణనీయ పురోగతి సాధించిందని అన్నారు. 2014, 2019 లోక్‌సభ ఎన్నికల్లో భాజపా పూర్తి మెజార్టీ సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. కానీ, ఇటీవల ఎన్నికల్లో (2024) మాత్రం మెజార్టీ మార్కును (272 సీట్లు) సాధించలేకపోయింది. దీంతో ఎన్డీఏ భాగస్వామ్యపక్షాలతో కలిసి భాజపా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. వచ్చే లోక్‌సభ ఎన్నికలు ఏప్రిల్-మే 2029లో జరగనున్నాయి.

## శిరస్సు వంచి క్షమాపణలు కోరిన ప్రధాని మోడీ

### శివాజీ భారీ విగ్రహం కూలిన ఘటన

**ముంబయి:** మహారాష్ట్రలో ఛత్రపతి శివాజీ భారీ విగ్రహం కూలిన ఘటనపై విపక్షా లు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నాయి. ఈ ఘట నపై తాజాగా ప్రధాని మోదీ క్షమాపణలు తెలియజేశారు. 'నేను ఇక్కడ దిగిన వెంటనే.. విగ్రహం కూలడంపై శివాజీకి క్షమాపణలు చెప్పాను. ఈ ఘటన వల్ల బాధకు గురైన వారికి నా క్షమాపణలు తెలియజేస్తున్నాను' అని వెల్లడిరచారు. 'ఛత్రపతి శివాజీ మహరాజ్‌ను తమ దైవంగా భావించేవారు ఈ ఘటనతో తీవ్ర వేదనకు గురయ్యారు. నా తలవంచి వారికి క్షమాపణలు చెబుతున్నా. మనకు ఈ దైవం కంటే గొప్పది ఏవిరీ లేదు' అని మోదీ మాట్లాడారు. శుక్రవారం మహారాష్ట్రలోని పాల్ఘర్‌లో పర్యటించిన సందర్భంగా ఆయన ఈ విధంగా స్పందించారు. ఛత్రపతి శివాజీ భారీ విగ్రహం కొద్దిరోజుల క్రితం కుప్పకూలిపోయింది. 35 అడుగుల ఎత్తున్న ఈ విగ్రహాన్ని గతేడాది డిసెంబరు 4న నౌకాదళ దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి మోదీ ఆవిష్కరించారు. రాష్ట్రంలో కురిసిన వర్షాల కారణంగానే విగ్రహం కూలినట్లు భావిస్తున్నామని, అసలు కారణాన్ని నిపుణులు త్వరలోనే వెల్లడిస్తారని అధికారులు తెలిపారు. కాగా, తొమ్మిది నెలలు కూడా పూర్తికాకుండానే విగ్రహం కూలిపోవడం పట్ల ప్రతిపక్షాలు మండిపడ్డాయి. రాష్ట్రప్రభుత్వానికి ప్రచారం విరీద ఉన్న దృష్టి, నాణ్యత విరీద లేదని దుయ్యబట్టాయి.

# పేదల ఇళ్లపైకి బుల్‌డోజర్లు

### పాలమూరులో రోడ్డున పడ్డ 75 కుటుంబాలు

### వెంటనే ఆపాలని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేకు కేటీఆర్ సూచన

**ఖైరతాబాద్, ప్రజానావ:** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పట్ల అత్యుత్సాహం ప్రదర్శిస్తున్న తీరుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పేదల ఇళ్లపైకి కాంగ్రెస్ ప్రభుత్వం బుల్డోజర్లు పంపుతుందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. విరీరు చెప్పినట్లుగా, ఒకరి ఇంటిని కూల్చివేసి, వారి కుటుంబాన్ని నిరాశ్రయులుగా మార్చడం అమానవీయం, అన్యాయం అని మల్లికార్జున్ ఖర్గేను ఉద్దేశించి కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. పేదల ఇళ్లపైకి కాంగ్రెస్ ప్రభుత్వం బుల్డోజర్‌లు పంపుతుంది. రాష్ట్రం బుల్డోజర్ రాజ్యంగా మారకుండా సీఎంకు ఖర్గే సలహా ఇవ్వాలి. నోటీసులు ఇవ్వకుండా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో 75 ఇండ్లను కూల్చేశారు. ఈ 75 కుటుంబాల్లో దాదాపు 25 కుటుంబాలు వికలాంగులకు చెందినవి. రాష్ట్రంలో చట్టం, న్యాయ వ్యవస్థ పట్ల ధిక్కారం జరుగుతుంది అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణను మరో బుల్‌డోజర్ రాజ్‌గా మారకుండా కాంగ్రెస్ ప్రభుత్వానికి సలహా ఇవ్వాలని కోరారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని 75 పేదల ఇళ్లను తెల్లవారుజామున 3 గంటలకు ఎటువంటి నోటీసులు లేకుండా కూల్చి వేశారు. నిన్న అక్రమంగా కూల్చివేసిన నిరుపేదల్లో 25 కుటుంబాలు శారీరక వికలాంగులు ఉన్నారు. ఆమోదయోగ్యమైన పద్ధతులు పాటించ కుండా, విధి విధానాలు లేకుండా అమలు చేసే చట్టం చట్టమే కాదు. అడ్డగోలుగా నిరుపేదలపైకి బుల్డోజర్ నడిపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి.. తెలంగాణను మరో బుల్డోజర్ రాజ్‌గా మార్చకుండా ఆదేశాలు ఇవ్వండి' అని కేటీఆర్ సూచించారు.

# త్వరలో 'భారత్ డోజో యాత్ర'

- మార్షల్ ఆర్ట్స్‌ను యూత్‌కు పరిచయం చేసే లక్ష్యం
- వీడియో షేర్ చేసిన రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ:** త్వరలో తాను 'భారత్ డోజో యాత్ర' చేపడతానని లోక్ సభా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వెల్లడించారు. మార్షల్ ఆర్ట్స్ ట్రైనింగ్ సెంటర్లను డోజోగా పిలుస్తారని తెలిపారు. మెడిటేషన్, జివూ- జిట్సూ(బ్రెజిల్ మార్షల్ ఆర్ట్స్), ఐకిడో (జపాన్ మార్షల్ ఆర్ట్స్) వంటి ఆర్ట్స్ లను ఉపయోగించి అహింసతో ఘర్షణలను పరిష్కరించే పద్ధతులు యువతకు పరిచయం చేయడమే తమ లక్ష్యమని వెల్లడించారు. గురువారం నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా రాహుల్ గాంధీ.. భారత్ జోడో యాత్ర, భారత్ జోడో న్యాయ్ యాత్ర చేసే టైంలో తమ శిబిరాల వద్ద జరిగిన మార్షల్ ఆర్ట్స్ సెషన్ వీడియోను ఎక్స్‌లో షేర్ చేశారు. ఆ వీడియోలో స్టూడెంట్లకు రాహుల్ మార్షల్ ఆర్ట్స్ సెషన్స్ నిర్వహించారు. తనకు ఐకిడోలో బ్లాక్ బెల్ట్, జివూ -జిట్సూలో బ్లూ బెల్ట్ ఉందని తెలిపారు. తన వీడియో ద్వారా కొందరిలోనైనా ఈ ఆర్ట్స్ నేర్చుకోవాలనే ఇంట్రస్ట్ రావాలని ఆశించారు. 'మేం వేల కిలోవిరీటర్లు జోడో యాత్ర చేశాం. ఆ టైంలో మా శిబిరాల వద్ద ప్రతిరోజు జివు-జిట్సూ ప్రాక్టీస్ చేసేవాళ్లం. ఫిట్ గా ఉండేందుకు మేం ప్రారంభించిన యాక్టివిటీ అందరికీ చేరువైంది. మేం బస చేసిన ప్రాంతాల్లోని తోటి యాత్రికులు, యువ మార్షల్ ఆర్ట్స్ విద్యార్థులను ఒకచోటకు చేర్చింది. మెడిటేషన్, జివూ-జిట్సూ, ఐకిడోల వంటి జెంటిల్ ఆర్ట్స్ ను యువతకు పరిచయం చేయడమే మా లక్ష్యం అని పేర్కొన్నారు. దీనిద్వారా ఘర్షణ వాతావరణాన్ని సౌమ్యంగా మార్చే విలువల్ని వారిలో పెంపొందించాలని, దయ, సురక్షితమైన సమాజం కోసం కావాల్సిన సాధనాలను అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అందుకే త్వరలో భారత్ డోజో యాత్ర చేపట్టాలని నిర్ణయించాం' అని రాహుల్ ట్వీట్ చేశారు. రాహుల్ 'భారత్ జోడో న్యాయ్ యాత్ర' మొత్తం 110 జిల్లాలు, 100 లోక్ సభ స్థానాలు, 337 అసెంబ్లీ నియోజకవర్గాల విరీదుగా 60 రోజులకుపైగా 6,713 కిలోవిరీటర్ల మేర కొనసాగింది. అంతకుముందు రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు భారత్ జోడోయాత్ర' ను నిర్వహించారు.

# ఇంటర్ ప్రవేశాల గడువు 7 వరకు పొడిగింపు

**హైదరాబాద్, ఆగస్ట్ 30 :** రాష్ట్రంలోని జూనియర్ కాలేజీల్లో ప్రవేశాలకు ఇంటర్మీడియట్ బోర్డు మరోసారి గడువు పొడిగించింది. సెప్టెంబర్ 7వ తేదీ వరకు ఇంటర్ ఫస్టియర్‌లో ప్రవేశాలకు గడువు పొడిగించినట్లు ఇంటర్ బోర్డు అధికారులు పేర్కొన్నారు. ఇదే చివరి అవకాశం అని, అర్హులైన విద్యార్థులు ఉపయోగించుకోవాలని అధికారులు తెలిపారు. ఇక ఇంటర్‌లో ప్రవేశం తీసుకోవాలనుకునే విద్యార్థులు ఇంటర్నెట్ మార్క్స్ మెమో, ఆధార్ కార్డు తప్పనిసరిగా దరఖాస్తుకు జతపరచాలి. ప్రొవిజినల్ అడ్మిషన్ పూర్తయిన తర్వాత కచ్చితంగా ఒరిజినల్ మెమోతో పాటు టీసీ సమర్పించాల్సి ఉంటుంది. ఇక ఇంటర్మీడియట్ బోర్డు చేత గుర్తింపు పొందిన కాలేజీల జాబితాను ఇంటర్మీడియట్ వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. ఆ జాబితా ఆధారంగా అడ్మిషన్లు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు.

# పర్యాటకులను ఆకట్టుకునేందుకు కొత్త పాలసీలు

(మొదటిపేజీ తరువాయి)

శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిష్టియానా, ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ డోబ్రియల్ తో పాటు వివిధ విభాగాల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నా రు. టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం, హెల్త్ టూరిజం అభివృద్ధికి విడివిడిగా పాలసీలను రూపొందించాలని నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణలో ఉన్న ప్రాచీన ఆల యాలు, చారిత్రక స్థలాలతో పాటు అటవీ ప్రాంతాలు, వైద్య సదు-పాయాలన్నింటినీ పర్యాటకులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రవాణాతో పాటు వసతి, పర్యాటకులకు అవసరమైన అన్ని సదుపాయలు ఉండేలా కొత్త టూరిజం ప్యాకేజీలుం డాలని చెప్పారు. కవ్వాల్, అమ్రాబాద్ అటవీ ప్రాంతాల్లో సఫారీలను ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని, కొన్ని చోట్ల రాత్రి విడిది ఉండే కాటేజీలను నిర్మించాలన్నారు. పర్యాటకానికి అనువైన ప్రాంతాలన్నీ గుర్తించి, వేటిని ముందుగా అభివృద్ధి చేయాలనేది టూరిజం, దేవా దాయ, అటవీ శాఖ అధికారులు కలిసికట్టుగా నిర్ణయిం చాలని చెప్పారు. కేవలం మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తే సరిపోదని, హరిత హెూటళ్లు, వసతి గృహలు నిర్మించి వదిలేస్తే సరిపోదని, నిరంతరం వీటి నిర్వహణ మెరుగ్గా ఉంటేనే పర్యాటకులను ఆకర్షిస్తాయని సీఎం అధికారులను అప్రమత్తం చేశారు. అందుకే కొత్తగా చేపట్టే ప్రాజెక్టులన్నింటినీ ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో చేపట్టాలని సూచించారు. అటు ఉద్యోగాల కల్పనతో పాటు రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగపడేలా టూరిజం అభివృద్ధి జరగాలని సీఎం స్పష్టం చేశారు. హైదరాబాద్ బయట దాదాపు వెయ్యి ఎకరాల విస్తీర్ణంలో కొత్త జూ పార్క్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వివిధ ప్రాంతాల నుంచి జంతువులు, పక్షులను తీసుకు వచ్చి కొత్త జూ పార్క్ లో ఉంచాలని, అర్బన్ ఫారెస్టీని అభివృద్ధి చేయాలని చెప్పారు. జామ్ నగర్ లో అనంత్ అంబానీ 3 వేల ఎకరాల్లో వనతార వన్యప్రాణి సంరక్షణ కేంద్రాన్ని నెలకొల్పిన విషయాన్ని ప్రస్తావించారు. అలా ముందుకు వచ్చే పారిశ్రామిక వేత్తలు, సంస్థలను కూడా ఆహ్వానించాలని ముఖ్యమంత్రి చెప్పారు. అనంతగిరి ప్రాంతంలో అద్భుతమైన ప్రకృతి అటవీ సంపద ఉందని, అక్కడున్న 200 ఎకరాల ప్రభుత్వ భూములను హెల్త్ టూరిజం అభివృద్ధికి వినియోగించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. బెంగుళూరులోని జిందాల్ నేచర్ క్యూర్ ఇన్స్టిట్యూట్ తరహాలో నేచర్ వెల్ నెస్ సెంటర్ అక్కడ ఏర్పాటు చేయాలని చర్చించారు. వెల్ నెస్ సెంటర్ ఏర్పాటుకు జిందాల్ ప్రతినిధులు ఆసక్తిగా ఉంటే సంప్ర దింపులు జరపాలని, ప్రకృతి వైద్య రంగంలో పేరొందిన ప్రముఖ సంస్థలను ఆహ్వానించాలని అధికారులకు సూచిం చారు. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు తరహాలో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అచ్చంగా టీటీడీ అనుసరిం చిన తరహాలోనే బోర్డుకు స్వయం ప్రతిపత్తి, విధి విధానా లు ఉండేలా అవసరమైతే చట్ట సవరణ చేయాలని ఆదేశించారు. యాదగిరిగుట్ట ఆలయ రాజ గోపురానికి బంగారు తాపడం పనులను ప్రారంభించాలని ముఖ్య మంత్రి ఆదేశించారు. యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధి పనులు చాలావరకు అర్థంతరంగా ఉన్నాయని సీఎం అభిప్రాయపడ్డారు. అలా ఆగిపోవడానికి వీల్లేదని, ఇప్పటివరకు ఏమేం అభివృద్ధి పనులు జరిగాయి.. ఇంకా ఏమేం అసంపూర్తిగా ఉన్నాయనే వివరాలతో వారం రోజుల్లో సమగ్ర నివేదికను అందించాలని ఆదేశించారు. అక్కడికి వచ్చే భక్తుల సౌకర్యాలు, విడిది చేసేందుకు కాటేజీలు నిర్మాణాలకు దాతలు, కార్పొరేట్ సంస్థల సహకారం తీసుకోవాలన్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని అద్భుతంగా యాదగిరిగుట్టను తీర్చిదిద్దాలని చెప్పారు. ప్రస్తుతం కీసర గుట్టపై ఉన్న రామలింగేశ్వర ఆలయాన్ని అద్భుతంగా పునర్నిర్మించాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. ములుగు జిల్లాలోని రామప్ప ఆలయానికి ప్రతిరూపంగా.. అచ్చం అదే నమూనాతో కీసరగుట్ట ఆలయాన్ని నిర్మించాలని చెప్పారు. అక్కడ ఉపయోగించిన శ్యాండ్ బాక్స్ టెక్నాలజీ జోలికి వెళ్లవద్దని.. ఇప్పుడున్న అధునాతన టెక్నాలజీతో రామప్ప ఆలయ ఆకృతిలో యథాతథంగా కీసర ఆలయం పునర్మిర్మాణం చేపట్టాలని సూచించారు. హైదరాబాద్ ఫోర్త్ సిటీలో వెయ్యి ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న హెల్త్ సిటీలో హెల్త్ టూరిజంను అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇక్కడ తమ సెంటర్లు నెలకొల్పేందుకు ముందుకు వచ్చే సంస్థలకు ప్రభుత్వం తగిన ప్రోత్సాహకాలు ఉండేలా కొత్త పాలసీ తయారు చేయాలని చెప్పారు.

వివిధ దేశాల నుంచి వచ్చే వారికి వైద్య సేవలందించే వన్ స్టాప్ సొల్యూషన్ ప్యాకేజీలు రూపొందించాలని చెప్పారు. ఆన్ లైన్ లోనే అన్ని సేవల వివరాలను అందుబాటులో ఉంచాలని, నేరుగా ఎయిర్ పోర్ట్ నుంచి హాస్పిటల్ కు వెళ్లి, డాక్టర్ల అపాయింట్‌మెంట్ , ట్రీట్మెంట్ తీసుకునేలా సదుపాయాలన్నీ ఉండాలని సూచించారు.




# ఉత్తమ్‌కుమార్ రెడ్డి సీఎం అవుతారు

- నా నాలుకపై నల్లటి మచ్చలు ఉన్నాయి.. ఏమి అంటే అది జరిగి తీరుతుంది
- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి షాకింగ్ కామెంట్స్
- గందమల్ల ప్రాజెక్టును మంజూరు చేయిస్తా : మంత్రి ఉత్తమ్

**యాదాద్రి భువనగిరి, ప్రజానావ:** గందమల్ల ప్రాజెక్టును మంజూరు చేసి పూర్తి చేయిస్తానని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. నా శక్తి మేరకు భువనగిరి పార్లమెంట్ పరిధిలోని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తాను. యాదాద్రి భువనగిరిలో భువనగిరి పార్లమెంట్ స్థాయి నీటి పారుదల పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేసి భువనగిరి పార్లమెంట్ లక్షలాది ఎకరాలకు సాగునీరు అందిస్తానని పేర్కొన్నారు. ఎంతటి వారైనా చెరువు కబ్జా చేస్తే వదిలి పెట్టమని స్పష్టం చేశారు. భునియదిగాని, పిల్లయిపల్లి, దర్మారెడ్డి పల్లి కాలువలకు ఎన్ని నిధులైనా ఖర్చు చేసి పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్న విప్ బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, ఎమ్మెల్యేలు కుంభం అనిల్, వేముల వీరేశం, మందుల సామేల్, రాజగోపాల్ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని ముఖ్యమంత్రి గారూ అని సంభోదించారు. అంతేకాదు.. తన నాలుకపై నల్లటి మచ్చలు ఉన్నాయని.. తాను ఏమి అంటే అది జరిగి తీరుతుందన్నారు. ఈ విషయాన్ని తన అమ్మ చెప్పిందన్నారు కోమటిరెడ్డి. ఇప్పుడు కాకపోయినా ఎప్పుడో ఒకసారి భవిష్యత్‌లో ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి తప్పక అవుతారని చెప్పుకొచ్చారు. ఈ కామెంట్స్ ఇప్పుడు కాంగ్రెస్‌లో సంచలనంగా మారాయి. కాగా, శుక్రవారం నాడు భువనగిరి న్యూ డైమన్షన్ స్కూల్‌లో పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి నీటిపారుదల శాఖ పనులపై మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశం అనంతరం భువనగిరి మండలం అనాజీపురం శివారులోని బూనాది గాని కాల్వను మంత్రులు ఉత్తమ్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు పరిశీలించారు. కాల్వ పరిస్థితిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇక బునాదిగాని పిల్లయిపల్లి ధర్మారెడ్డి కాలువలను రీ డిజైన్ చేయాలని కోరారు. కాలువల వెడల్పు పెంచాలి.. దీని ద్వారా ఆయకట్టు డబుల్ అవుతుందన్నారు. అధికారులు కాగితాలపై కాకుండా దూరదృష్టితో ప్రతిపాదనలు పంపాలని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆదేశించారు.



# ప్రైవేట్ సెక్యూరిటీకి అండగా ఉంటాం

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**ఖైరతాబాద్, ప్రజానావ:** హైదరాబాద్‌ను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో నాలుగు లక్షల మంది ప్రైవేట్ ఏజెన్సీలు ఉన్నాయన్నారు. 1500 ఏజెన్సీలు పనిచెయ్యడం సంతోషమన్నారు. సెక్యూరిటీ ఏజెన్సీలు అనేక మందికి ఉపాధి కల్పించడం సంతోషమన్నారు. సెక్యూరిటీ సిబ్బంది నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం కూడా ఫిజికల్ సెక్యూరిటీలో పనిచేసే వారికి అండగా ఉంటుందన్నారు. కనీస వేతనం చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుం టుందని తెలిపారు. హైదరాబాద్ పోలీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెక్యూరిటీ సమ్మిట్ నగర ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీలను పోలీస్ శాఖ ప్రోత్సహించాల న్నారు. నగరం అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో నగరానికి ప్రభుత్వం 10 కోట్లు బ్జడెట్‌లో కేటాయించిందని తెలిపారు. నగర ప్రజలకు భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందన్నారు. ప్రైవేట్ ఏజెన్సీలు అందరు తప్పకుండ లైసెన్స్‌లు తీసుకోవాలన్నారు. తెలంగాణలో ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశలు కల్పించాలని అన్నారు. అట్టడుగున ఉన్న ప్రజలను ఆదుకోవాలన్నారు. పోలీస్ శాఖ ప్రైవేట్ సెక్యూరిటీలపై దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# సింగరేణి కార్మికులకు శుభవార్త

### 2,364 మంది బదిలీ వర్కర్ల పోస్టుల క్రమబద్ధీకరణ

**హైదరాబాద్, ప్రజానావ:** సింగరేణి కార్మికులకు యాజమాన్యం శుభవార్త చెప్పింది. సింగరేణి కాలరీస్ సంస్థలో పనిచేస్తున్న 2,364 మంది బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్‌లుగా క్రమబద్ధీకరిస్తున్నట్టు సంస్థ ఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. సంస్థలో చేరినప్పటి నుంచి ఏడాదిలో భూగర్భ గనుల్లో 190 రోజులు, ఉపరితల గనులు, విభాగాల్లో 240 రోజులు విధులు నిర్వహించిన వారిని రెగ్యులరైజ్ చేస్తున్నట్టు వెల్లడించారు. ఈ మేరకు త్వరలోనే ఉత్తర్వులు జారీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. సెప్టెంబరు ఒకటి నుంచి వీరిని జనరల్ మ-జ్దూర్‌లుగా గుర్తించబోతున్నట్లు స్పష్టం చేశారు. ఎలాంటి నిరీక్షణ లేకుండా ఏడాదిలో నిర్ణీత మస్టర్లు పూర్తి చేసిన వారిని జనరల్ మజ్దూర్లుగా గుర్తిస్తుండటం పట్ల కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. సింగరేణిలో కారుణ్య, డిపెండెంట్ ఉద్యోగ నియామక ప్రక్రియలో భాగంగా సంస్థలో చేరిన వారిని తొలుత బదిలీ వర్కర్లుగా సంస్థ నియమిస్తోంది. ఏడాది కాలం పనిచేసిన తర్వాత కనీస మస్టర్లు పూర్తి చేస్తే జనరల్ మజ్దూర్లు (శాశ్వత ఉద్యోగులు)గా గుర్తిస్తోంది. ఉన్నత విద్యార్హతలు కలిగిన



వీరంతా కంపెనీలో ఇంటర్నల్ ఉద్యోగాల ద్వారా పదోన్నతులు పొందడానికి అర్హత లభిస్తుంది. అలాగే క్వార్టర్ల కేటాయింపులో ప్రాధాన్యత ఉంటుంది. క్రమశిక్షణతో పనిచేయాలని సీఎండీ ఎన్.బలరామ్ కోరారు. సింగరేణిలో ఒకేసారి 2,364 మందిని జనరల్ మజ్దూర్లుగా ఉద్యోగ ఉన్నతి కల్పిస్తున్నామన్నారు.

# గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గవచ్చు

### జాతీయ మీడియాలో కథనాలు

**న్యూఢిల్లీ:** వచ్చే నెల 1న ప్రభుత్వం సామాన్యులకు శుభవార్త చెప్పబోతోంది. గ్యాస్ సిలిండర్ ధరలతో పాటు పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు జాతీయ విరీడియాలో వార్తలు వస్తున్నా యి. సెప్టెంబర్ 1 నుంచి ఇంటి అవసరాలకు వినియోగించే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధర రూ.50.. వాణిజ్య సిలిండర్ల ధర రూ.60 నుంచి రూ.70 వరకు తగ్గుతుం దని నేషనల్ విరీడియా కథనాలు స్పష్టం చేస్తున్నాయి. ఆగస్టులో బిజినెస్-గ్రేడ్ ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ల ధర రూ.8.50 పెరిగింది, జూలైలో రూ.30 తగ్గింది. గతేడా ది రాఖీ, ఈ ఏడాది మహిళా దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం డొమెస్టిక్ ఎల్‌పీజీ సిలిండర్ ధరను రూ.300 తగ్గించింది. ఇప్పుడు దాని ధర మరో రూ.50 తగ్గితే.. రూ.760కే అందుబాటులోకి వస్తుంది. పీఎం ఉజ్వల యోజ కింద రాయితీ పొందేవారు రూ.460కే సిలిండర్‌ని ఇంటికి తీసుకెళ్లవచ్చు. గ్యాస్ సిలిండర్ రేట్లతో పాటు పెట్రోల్, డీజిల్ ధరలు కూడా తగ్గనున్నట్లు సమా చారం. పెట్రోల్ లీటర్‌పై రూ.6, డీజిల్ లీటర్‌పై రూ.5 వరకు తగ్గనున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతం దేశంలో పెట్రోల్ ధర లీటర్ రూ.100 దాటగా.. డీజిల్ ధర రూ.90 దాటింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు రేట్లు తక్కువగా ఉండటంవల్లే కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.




## సుప్రీంకోర్టుకు సీఎం రేవంత్
# బేషరతుగా క్షమాపణ

**• న్యాయవ్యవస్థపై అత్యంత గౌరవం ఉంది • ఎక్స్ వేదికగా వెల్లడి**

**హైదరాబాద్, ప్రజానావ:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సుప్రీం కోర్టుకు క్షమాపణలు చెప్పారు. ఈ మేరకు సీఎం ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్ విషయంలో తన కామెంట్లు న్యాయవ్యవస్థను ప్రశ్నించినట్టు ఆపాదించారని ఈ ట్వీట్‌లో వెల్లడించారు. వార్తాపత్రికల్లో వచ్చిన వార్తలపై బేషరతుగా విచారం వ్యక్తం చేస్తున్నట్లు వెల్లడించారు. భారత న్యాయవ్యవస్థపై తనకు అత్యంత విశ్వాసం ఉందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. దిల్లీ మద్యం కేసులో భారాస ఎమ్మెల్సీ కవితకు మంజూరైన బెయిల్‌కు సంబంధించి ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై స్పందించిన రేవంత్.. శుక్రవారం 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టారు. 'నా వ్యాఖ్యలు న్యాయవ్యవస్థను ప్రశ్నిస్తున్నట్లుగా కొందరు ఆపాదించారు. పత్రికల్లో వచ్చిన వార్తలపై బేషరతుగా విచారం వ్యక్తం చేస్తున్నా. న్యాయవ్యవస్థ, దాని స్వతంత్రత పట్ల నాకు అపార గౌరవం, విశ్వాసం ఉన్నాయి. రాజ్యాంగం, దాని విలువలను విశ్వసించే నేను.. ఎన్నటికీ న్యాయవ్యవస్థను అత్యున్నతమైనదిగా భావిస్తూనే ఉంటా' అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. దిల్లీ మద్యం కేసులో భారాస ఎమ్మెల్సీ కవితకు మంజూరైన బెయిల్‌కు సంబంధించి సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లు తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

'ముఖ్యమంత్రి ప్రకటనలను ఈ రోజు పత్రికల్లో చదివాం. బాధ్యతాయుతమైన ముఖ్యమంత్రి చేయాల్సిన వ్యాఖ్యలేనా అవి? మేం రాజకీయపార్టీలను సంప్రదించో.. లేక రాజకీయాంశాల ఆధారంగానో ఉత్తర్వులిస్తామా?' అని ధర్మాసనం తీవ్రం గా ప్రశ్నించింది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి తన వ్యాఖ్యలపై తాజాగా స్పష్టతనిచ్చారు.



## అనుమతులు లేకుండా
# జాన్వాడ ఫామ్‌హౌజ్ నిర్మాణం

**• నిర్ధారణకు వచ్చిన పంచాయితీ అధికారులు**
**• త్వరలోనే నోటీసులు ఇచ్చే అవకాశం ?**

**హైదరాబాద్, ప్రజానావ:** జన్వాడ ఫాంహౌస్‌కు రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల నుంచి ఎలాంటి అనుమతుల్లేవని అధికారులు ప్రాథమిక సమాచారం సేకరించినట్లు తెలిసింది. హైదరాబాద్ సమీపంలోని శంకర్‌పల్లి మండలం జన్వాడ రెవెన్యూ పరిధిలో ఉన్న ఈ ఫాంహౌస్ భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అధీనంలో ఉండడం, బుల్కాపూర్ నాలా బఫర్‌జోన్ పరిధిలో ఉందన్న ప్రచారంతో చేవెళ్ల రెవెన్యూ డివిజన్ అధికారులు అంతర్గతంగా పలు అంశాలను సేకరించారని సమాచారం. ఈ ఫాంహౌస్‌ను మిర్జాగూడ గ్రామపంచాయతీ పరిధిలో ఎనిమిదేళ్ల క్రితం నిర్మించారు. అప్పట్లో గ్రామపంచాయతీ కార్యదర్శి అక్రమ కట్టడంగా గుర్తించారని తెలుస్తోంది. ఫాంహౌస్ యజమాని ఎన్.ఎస్.ఎల్.ఆర్.ప్రసాదరాజు చిరునామాకు నోటీసులు సైతం పంపించారని సమాచారం. ఆయన స్పందించకపోవడంతో పంచాయతీ ఆదాయం నిమిత్తం కొద్దిరోజుల తర్వాత ఫాంహౌస్‌కు ఇంటి నంబర్ 4-5 కేటాయించి అసెస్‌మెంట్ చేశారు. ఫాంహౌస్ విస్తీర్ణం 362 గజాలని, 3,200 చదరపు అడుగుల్లో ఉందని గ్రామపంచాయతీ అధికారులు లెక్కలు వేసి.. ఏటా రూ.11 వేలు పన్ను చెల్లించాలని అసెస్‌మెంట్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. జీవో నంబరు 111 పరిధిలో ఫాంహౌస్ ఉందని తెలిసినా.. దాన్ని వేరే యంత్రాంగం పర్యవేక్షిస్తుందన్న భావనతో అప్పట్లో వారు పన్ను మాత్రమే విధించారు. ఆ మేరకు నిర్వాహకులు ఏటా ఇంటి పన్ను చెల్లిస్తున్నారు. జన్వాడ ఫాంహౌస్ పరిసర ప్రాంతాల్లో ప్రవహిస్తున్న బుల్కాపూర్ నాలా పరీవాహక ప్రాంతంలో రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు గురువారం సర్వే పూర్తి చేశారు. ఉపగ్రహ చిత్రాలు, గ్రామపటాలను సరిపోల్చారు. నాలా బఫర్‌జోన్‌లో ఫాంహౌస్ ఉందా? లేదా? అని నిర్ధారించుకున్నాక రంగారెడ్డి కలెక్టర్‌కు నివేదిక సమర్పించనున్నారు. ఇప్పటికే అధికారులు వరుసగా పలు దఫాలుగా ఇక్కడ పరిశీలన చేశారు. అయితే ఈ ఫామ్ హౌజ్ తనది కాదని, తన మిత్రుడిదని మాజీమంత్రి కెటిఆర్ ప్రకటించడం కొసమెరుపు.

## దేవాదుల పనులు పరిశీలించిన మంత్రులు

**ములుగు, ప్రజానావ:** ములుగు జిల్లాలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పర్యటించారు. కన్నాయిగూడెం మండలం తుపాకుల గూడెం వద్ద దేవాదుల పంపింగ్ స్టేషన్‌ను వారు సందర్శించారు. ప్రాజెక్టు ఇంటెక్‌వెల్, పంప్ హౌస్‌ను పరిశీలించారు. దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేయడంపై అధికారులతో మంత్రులు సమీక్ష నిర్వహించారు.

కార్యక్రమానికి ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. 2025 డిసెంబర్ నాటికి దేవాదుల ప్రాజెక్టును అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో మంత్రులు కసరత్తు చేస్తున్నారు.

# ప్రతిపక్షంపై కక్షతో అభివృద్ధికి అడ్డు


**• 9 నెలలుగా అభివృద్ధి నిరోధక ఎజెండా**
**• స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్స్ నిలిపివేత**
**• ట్విట్టర్ వేదికగా హరీశ్‌రావు విమర్శలు**



**ఖైరతాబాద్, ప్రజానావ:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షంపై కక్షతో రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునే కుట్రలకు పాల్పడటం దుర్మార్గమని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. అభివృద్ధి కాంక్షను పక్కనబెట్టి, రాజకీయ కక్షతో ముందుకు వెళ్లడం గర్హనీయమని విమర్శించారు. రేవంత్ రెడ్డి దివాళాకోరు రాజకీయాలకు ఇది పరాకాష్ట అని ఆగ్రహం వ్యక్తంచేశారు. 9 నెలల కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి నిరోధక అజెండాతో రాష్ట్రాన్ని అధోగతిపాలు చేస్తున్నది. ఈ ప్రభుత్వానికి కొత్త పనులను చేపట్టే శక్తిసామర్థ్యాలు లేవని ఇప్పటికే తేలిపోగా, మంజూరైన పనులను పూర్తి చేసే కనీస నైతిక బాధ్యత కూడా లేదని పనుల రద్దుతో స్పష్టమైంది. స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద 33 జిల్లాల్లో మంజూరైన సుమారు రూ.10 వేల కోట్ల విలువ చేసే 34,511 పనులను రద్దు చేయడమే దీనికి నిదర్శనమన్నారు. గత అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ పార్టీ అడిగిన ప్రశ్నకు ప్రభుత్వం ఈ వివరాలను బయటపెట్టిందంటూ ఎక్స్ వేదికగా వెల్లడించారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా మంజూరైన అనేక పనులను నిలిపివేయడంతో పాటు, ఇప్పటికే ప్రారంభమైన అనేక పనులను తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు కొనసాగించొద్దని మధ్యంతరంగా నిలిపివేస్తూ ఆదేశాలు ఇచ్చింది. దాదాపు పూర్తి కావొస్తున్న ప్రాజెక్టులకు సైతం బిల్లుల చెల్లింపులు నిలిపివేసింది. దీంతో రాష్ట్రంలోని దాదాపు ప్రతి గ్రామంలో పంచాయతీరాజ్, మున్సిపల్, రోడ్లు-భవనాలు, నీటిపారుదల తదితర శాఖలపరిధిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోయాయి. ఫలితంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన ప్రక్రియకు ఆటంకం కలిగింది. దీంతో ఎంతో మంది ఉపాధి కూడా కోల్పోతున్నారు. కాంగ్రెస్ పాలన ప్రజలకు శాపంగా మారింది. అభివృద్ధి నిరోధకు లుగా ముఖ్యమంత్రి వ్యవరిస్తున్నారు. కేసీఆర్ ప్రభుత్వం గత ఆర్థిక సంవత్సరంలో నియోజకవర్గాలకు కేటాయిం చిన ఎస్డీఎఫ్ నిధులను ఈ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రద్దు చేసింది. అయితే ఈ నిధుల నుండే మార్చి నెలలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాలకు 10 కోట్ల చొప్పున మంజూరు చేసింది. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలకు మాత్రమే నిధులు ఇచ్చి తన కురచ బుద్ధిని, పక్షపాత ధోరణిని చూపింది. కాంగ్రెస్ పార్టీ గెలవని నియోజకవర్గాలపై కక్షతో ఒక్క రూపాయి నిధులను కూడా కేటాయించకపోవడం దుర్మార్గం అని అన్నారు. నిధులు కేటాయించకపోగా పురోగతిలో ఉన్న పపనులకు సైతం నిధులు నిలిపివేయడం మరో దుర్మార్గం. ఇప్పటివరకు రద్దు చేసిన ఎస్డీఎఫ్ పనులకు సంబంధించి ముఖ్యమంత్రి రాష్ట్రస్థాయిలో ఒక సమీక్ష సమావేశం కూడా నిర్వహించలేదు. జిల్లా కలెక్టర్లు, అధికారులు సైతం రద్దు చేసిన పనులకు సంబంధించి ఎలాంటి సమీక్షా జరపలేదు. కనీసం పురో గతిలో ఉన్న పనుల నివేదికను ప్రభుత్వానికి ఇవ్వడంలో విఫలమయ్యారు. ప్రభుత్వం అనేది నిరంతర పక్రియ. ఈ పక్రియలో ప్రజల అవసరాలు మారవు. మారేది కేవలం ప్రభుత్వాలు మాత్రమే. గత ప్రభుత్వ ఆనవాలు లేకుండా చేస్తానని కంకణం కట్టుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి తన అనాలోచిత చర్యలతో తన ఆనవాలునే ప్రజల్లో లేకుండా చేసుకుంటున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్వార్థ పూరిత రాజకీయాలు చేయడం పక్కనపెట్టి, రాష్ట్ర అభివృద్ధికి పాటు పడాలి. గత ప్రభుత్వం మంజూరు చేసినప్పటికీ అవి ప్రజల అవసరాల కోసమే కాబట్టి ఆ పనులను పూర్తి చేసేలా తక్షణమే చర్యలు తీసుకోవాలని, నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని అంటూ హరీశ్‌రావు ట్వీట్ చేశారు.

## మహిళల భద్రతకు
# మరింత కఠినంగా చట్టాలు

**కోల్‌కతా ఘటన నేపథ్యంలో రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్య**



**న్యూఢిల్లీ:** పశ్చిమ బెంగాల్ హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఈనేపథ్యంలో దేశంలో మహిళల భద్రత కోసం ఇంకా ఎంతో చేయాల్సి ఉందని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఈ దిశగా ప్రభుత్వం తీవ్ర యోచన చేస్తోందని అన్నారు. ఈమేరకు ఎక్స్ వేదికగా పోస్టులు పెట్టారు. 'అత్యాచారం వంటి నేరాలకు మరణశిక్ష విధించేలా చట్టాలను సవరించాం. ఆ చట్టాలను కఠినంగా అమలు చేయాలి. దేశంలో మహిళలపై జరుగుతోన్న అఘాయిత్యాలు, నేరాలు చూస్తుంటే.. ఇంకా చేయాల్సింది ఎంతో ఉందనిపిస్తోంది. మహిళలపై జరుగుతోన్న నేరాలపై కేంద్ర ప్రభుత్వం కఠిన వైఖరిని అవలంబిస్తోంది. ఆ దిశగా కొన్ని రాష్ట్రాలు చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదు. ఇటీవల కోల్‌కతాలో జరిగిన ఘటన అమానవీయమైనది' అని మంత్రి పోస్టు పెట్టారు. అలాగే తిరువనంతపురంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడిన రాజ్‌నాథ్.. మహిళల భద్రత అంశాన్ని ప్రస్తావించారు. అభివృద్ధిలో స్త్రీల భాగస్వామ్యం తమ ప్రభుత్వ హయాంలో భారీగా పెరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా భేటీ బచావో-భేటీ పడావో కార్యక్రమం గురించి ప్రస్తావించారు. తమ ప్రభుత్వం తీసుకున్న చొరవ వల్ల హరియాణా వంటి రాష్ట్రాల్లో లింగనిష్పత్తిలో మెరుగుదల కనిపించిదని చెప్పారు. 'స్వాతంత్యం÷-ర తర్వాత.. ఈ దేశ అభివృద్ధిలో మహిళలకు తగిన ప్రాధాన్యం లభించలేదు. కానీ ఇప్పుడు ఈ పరిస్థితిలో అనూహ్య మార్పు వస్తోంది. దేశ భద్రతా బలగాల్లో మహిళల పాత్ర పెరుగుతుండటమే అందుకు నిదర్శనం' అని తెలిపారు. కొన్ని రోజుల క్రితం బెంగాల్‌లోని ఆర్జీ కర్ ఆసుపత్రిలో రాత్రి సమయంలో విధుల్లో ఉన్న జూనియర్ వైద్యురాలిపై అఘాయిత్యం జరిగింది. ఆ మరుసటి రోజు ఉదయం ఆసుపత్రి సెమినార్ హాలులో అర్ధనగ్న స్థితిలో శవమై కనిపించారు. ఈ కేసులో పోలీసు వాలంటీర్ అయిన నిందితుడు సంజయ్‌రాయ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ప్రస్తుతం ఈ కేసును కలకత్తా హైకోర్టు.. సీబీఐకి బదిలీ చేసింది. దీనిపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాజీనామా చేయాలని విపక్షాలు, పలు సంఘాలు డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తంచేస్తున్నాయి. ఈనేపథ్యంలో బెంగాల్ ప్రభుత్వం అత్యాచారాల నిరోధకానికి కొత్త బిల్లు తీసుకురాబోతోంది. కఠిన నిబంధనలతో రూపొందిస్తున్న ఈ బిల్లు ప్రకారం దోషులుగా తేలిన వ్యక్తులకు మరణ దండన విధించే అవకాశం ఉంటుందని శాసనసభ వ్యవహారాల మంత్రి సోవన్‌దేబ్ ఛటోపాధ్యాయ్ వెల్లడించారు. బిల్లును సభలో సమగ్రంగా చర్చించి ఆమోదించడం కోసం సెప్టెంబరు 2 నుంచి అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలను నిర్వహిస్తున్నట్లు స్పీకర్ బిమన్ బెనర్జీ తెలిపారు.



## రుణమాఫీ అమలులో ప్రభుత్వం విఫలం : ఎంపీ అర్వింద్

**నిజామాబాద్, ప్రజానావ:** రైతు రుణమాఫీ అమలులో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో రుణమాఫీ పేరుతో రైతులను రేవంత్‌రెడ్డి మోసం చేశారని విమర్శించారు. మొదటి హామీ అమలులోనే కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఎలాంటి షరతులు లేకుండా తక్షణమే రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీలో బీఆర్ఎస్ పార్టీ ఎన్నటికీ విలీనం కాదని స్పష్టంచేశారు. కనీసం సగం మందికి కూడా రుణాలు మాఫీ చేయలేదన్నారు. రేవంత్ రెడ్డి రొటేషన్ చక్రవర్తిలా రాష్ట్రాన్ని పాలిస్తున్నారని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో లక్షలాది మంది రైతులు రుణమాఫీ కోసం ఎదురు చూస్తే.. కనీసం సగం మందికి కూడా చేయలేదని విమర్శించారు. జిల్లాలో రైతు రుణమాఫీ కేవలం 30 శాతం మాత్రమే జరిగిందని వివరించారు. గత పాలకులకు, రేవంత్ రెడ్డికి తేడా లేదన్నారు. ప్రజలు ఇప్పటికైనా ఆలోచించాలని సూచించారు. పనికిమాలిన కండిషన్లు పెట్టి రైతులను దగా చేశారని మండిపడ్డారు.

# పేదలు, దివ్యాంగుల ఇళ్లు కూల్చడమేంటి?

**• వారికి తక్షణమే పరిహారం చెల్లించాలి**
**• మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్**




**హైదరాబాద్, ప్రజానావ:** సీఎం రేవంత్‌రెడ్డి సొంత జిల్లాలో పేదలు, దివ్యాంగుల ఇళ్లు కూల్చడమేంటని అధికారులను మాజీ మంత్రి, భారాస నేత శ్రీనివాస్‌గౌడ్ ప్రశ్నించారు. నోటీసులు లేకుండా ఎలా కూలుస్తారని నిలదీశారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.'డబ్బు ఉన్న వాళ్లకు ఎన్ని నోటీసులైనా ఇస్తారు కదా? దివ్యాంగులకు సంబంధించిన ఇళ్లను ఎందుకు కూల్చారు..వాళ్లపై మీ ప్రతాపమా? పేదలు, ధనికులకు న్యాయం ఒకవిధంగా ఉండదా? ఇదేనా కాంగ్రెస్ మార్పు పాలన? బాధితులకు ఇళ్లు కట్టించి ఇవ్వాలన్నారు. లేదంటే కచ్చితంగా న్యాయ-పోరాటం చేస్తాను. దీనిపై మానవ హక్కుల సంఘం స-ుమోటోగా కేసు నమోదు చేయాలని శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. రష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి మానవత్వం లేదని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా నిన్న మహబూబ్ నగర్ మున్సిపల్ అధికారులు ఆదర్శనగర్‌లోని పేదల ఇండ్లను కూల్చివేసిన ఘటనపై ఆయన స్పందించారు. దివ్యాంగులు అని చూడకుండా వారి ఇండ్లను కూల్చడమంటే ఈ ప్రభుత్వానికి మానవత్వం అనేది లేదని తెలిసిపోయిందన్నారు.దివ్యాంగులు నివసిస్తున్న కాలనీలో అర్ధరాత్రి 400 మంది పోలీసులతో వెళ్లి వారిని బయటకి లాగేసి ఇళ్లను కూల్చడం బాధాకరం. నిన్న జరిగిన సంఘటనను మీడియా సరిగ్గా చూపిస్తే దివ్యాంగుల పట్ల భారతదేశంలో ఇట్లా జరుగుతుందా అని మన దేశానికి చెడ్డ పేరు వచ్చే పరిస్థితి ఉండేదన్నారు. అలాగే సర్వం కోల్పోయి రోడ్డున పడ్డ బాధితులకు శ్రీనివాస్ గౌడ్ అల్పాహారం అందజేశారు. బాధితుల పక్షాన పోరాడుతా మని హామీనిచ్చారు. కాగా, హైదరా బాద్‌లో హైడ్రా తరహాలో పాలమూరులో కూడా అధికారులు కట్టడాలను నేలమట్టం చేస్తున్నారు. ఆదర్శనగర్‌లోని పేదల ఇండ్లను గురువారం తెల్లవారుజామున కూల్చివేశారు. భారీ బందోబస్తుతో రాత్రి 2 నుంచి 3 గంటల సమయంలో హఠాత్తుగా బుల్డోజర్లతో వచ్చిన అధికారులు.. పేదలు నిద్రిస్తుండగానే బయట నుంచి గోడలను నేలమట్టం చేశారు. సుమారు 75 ఇండ్లను కూల్చివేసిన విషయం తెలిసిందే.



మానకొండూరు నియోజకవర్గం గన్నేరువరం మండల కేంద్రంలో గన్నేరువరం నుంచి బేగంపేట వరకు సీఆర్ఐఎఫ్ నిధులతో చేపట్టిన డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు కరీంనగర్ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, ఎంపీ బండి సంజయ్ కుమార్‌తో కలిసి మానకొండూరు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పనులను త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

– గన్నేరువరం, ప్రజానావ

# రైతుల నోట్లో మట్టికొడుతున్న కాంగ్రెస్

## మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్



**కరీంనగర్, ప్రజానావ:** కేసీఆర్‌పై ఉన్న కోపంతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల నోట్లో మట్టి కొడుతుందని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ విమర్శించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం పంపులను ఆన్ చేస్తే మళ్లీ రైతులకు కేసీఆర్ పేరు గుర్తుకు వస్తుందని మోటార్లు కూడా ఆన్ చేయకుండా వదిలేస్తున్నారు. జులై, ఆగస్ట్ నెలల్లో రోజుకు 10 లక్షల క్యూసెక్కుల నీళ్లు వృథాగా పోయి సముద్రంలో కలిశాయన్నారు. శుక్రవారం ఒక్కరోజే మేడిగడ్డ వద్ద 1.75లక్షల క్యూసెక్కుల నీరు సముద్రం పాలైందని ఆందోళన వ్యక్తం చేశారు. 35వేల క్యూసెక్కుల నీళ్ల ప్రవాహం ఉన్నా కూడా.. మేడిగడ్డ బ్యారేజ్ గేట్లు మూయకున్నా కన్నెపల్లి పంప్ హౌస్ ద్వారా నీళ్లను ఎత్తిపోయవచ్చని నీటి పారుదల అధికారులే చెబుతున్నా రేవంత్ సర్కార్ పట్టించుకోవడం లేదన్నారు. వర్షాలు లేక కరీంనగర్ ఎల్ఎండీ డ్యాం ఇప్పటికీ నిండలేదని, ప్రభుత్వం కనీసం ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి మధ్యమానేరులోకి ఎత్తిపోసి అక్కడి నుంచి ఎల్ఎండీలోకి విడుదల చేస్తే, కాకతీయ కెనాల్ ద్వారా తిమ్మాపూర్, మానకొండూర్, శంకరపట్నం, ఎల్కతుర్తి, కమలాపూర్, హుజూరాబాద్, వరంగల్, హన్మకొండ, తొర్రూర్ వరకు నీళ్లు ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు.

### సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు స్పందించాలి

నీటి ఎత్తిపోతలపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు స్పందించాలని వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. నాడు తమ్మిడిహెట్టి దగ్గర ప్రాజెక్టు నిర్మాణం చేసేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం కొర్రీలు పెడితేనే కాళేశ్వరం ప్రాజెక్టు రీ డిజైన్ చేసి మేడిగడ్డ వద్ద నిర్మాణం చేయడం జరిగిందని చెప్పారు. కాళేశ్వరం రీ డిజైన్ చేసినప్పుడు కాంగ్రెస్ నాయకులు, తెలంగాణ సమస్యలను తెలంగాణ కళ్లతో చూస్తేనే అర్థం అవుతుందని విమర్శించారు. మేడిగడ్డ వద్ద నిత్యం నీటి ప్రవాహం ఉంటుంది కాబట్టి ఇంజినీరింగ్ అధికారుల సూచన మేరకు అక్కడ బ్యారేజీ నిర్మాణం చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాల వల్లనే మధ్యమానేరు, లోయర్ మానేరు ఎండిపోతున్నాయన్నారు. ఇప్పటికైనా ఆలస్యం చేయకుండా నీటి ఎత్తిపోతలపై సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు స్పందించాలన్నారు.

## బాల పురస్కార్-2024 అవార్డులకు

# దరఖాస్తుల ఆహ్వానం

**సిరిసిల్ల, ప్రజానావ:** జిల్లాలోని ప్రతిభావంతులైన పిల్లలను సత్కరించేందుకు భారత ప్రభుత్వం బాలబాలికలకు ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్–2024 అవార్డు లను అందజేసేందుకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ అవార్డులను నిస్వార్థమైన సేవలు చేసిన యువ బాలబాలికలుకు వ్యక్తిగత హోదాలో బాలబా లికల అభ్యున్నతికి కృషిచేసిన సంస్థలకు ఇవ్వనున్నారు. ఈ దరఖాస్తులకు ఐదేళ్ల నుంచి 18ఏళ్ల వయస్సు వారు అర్హులు. ధైర్యసాహసాలు, క్రీడలు, సామాజిక సేవ, సైన్స్ అండ్ టెక్నాలజీ, పర్యావరణం, కళలు, సాంస్కృతిక తదితర రంగాలలో ప్రతిభ కనపరచిన బాలబాలికలు, సంస్థలు ఆగస్టు 31లోపు https://awards .gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు జిల్లా కలెక్టరేట్ కార్యా లయంలోని జిల్లా సంక్షేమ అధికారి జిల్లా కార్యాల యంలో సంప్రదించవచ్చున్నారు.

# స్వచ్ఛత, పరిశుభ్రత పాటించాలి

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**చందుర్తి, ప్రజానావ:** వర్షాకాలం సీజన్ దృష్ట్యా వసతి గృహాల్లో స్వచ్ఛత, పరిశుభ్రత పాటించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. చందుర్తి మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్‌లోని స్టోర్ రూం, టాయిలెట్స్, కిచెన్, గదులు, రిజిస్టర్లు పరిశీలించారు. మొత్తం ఎంత మంది విద్యార్థులు ఉన్నారని డీఎస్ సీడీఓ విజయ లక్ష్మిని అడుగగా, 35మంది విద్యార్థులు ఉన్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఉదయం ఏం టిఫిన్ పెట్టారని తెలుసుకోగా, అటుకులు, సేమియా ఇచ్చామని చెప్పారు. సీజనల్ వ్యాధులు పొంచి ఉన్న నేపథ్యంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

### మ్యాథ్స్ చేయించి.. ఇంగ్లీష్ చదివించి

అనంతరం కలెక్టర్ చందుర్తి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదిలో విద్యార్థులతో మ్యాథ్స్ సమస్యలను పరిష్కరింపజేశారు. ఇంగ్లీష్ లెసన్స్ చదివించారు. పిల్లలు రాయడం, చదవడం, సమస్యల పరిష్కా రంలో ముందు ఉండేలా చూసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. అదే ఆవరణలోని అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి, విద్యార్థులకు సిద్ధం చేస్తున్న ఆహార పదార్థాలను పరిశీలించారు. ఇక్కడ డీఈఓ రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పురస్కారానికి ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయుడికి కలెక్టర్ అభినందన

## విద్యార్థులను ఆవిష్కర్తలుగా తీర్చిదిద్దిన దమ్మన్నపేట భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు తాడూరి సంపత్ కుమార్



**సిరిసిల్ల, ప్రజానావ:** విద్యార్థులే సొంతంగా వివిధ ఆవిష్కరణలు రూపొందించేలా తీర్చిదిద్దుతున్న జిల్లా ఉపాధ్యాయుడికి అత్యున్నత పురస్కారం దక్కనుంది. మిషన్ 100 అనే కార్యక్రమాన్ని చేపట్టి ఎందరో విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ అవార్డులు పొందేలా సిద్ధం చేసిన దమ్మన్నపేట భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు తాడూరి సంపత్ కుమార్ ప్రతిష్టాత్మక రాష్ట్రపతి అవార్డుకు ఎంపికయ్యారు. ఆయనను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రత్యేకంగా అభినందించారు. ఈ అవార్డుకు రాష్ట్రం నుంచి ఇద్దరు ఉపాధ్యాయులు ఎంపిక కాగా వారిలో ఒకరు సంపత్ కుమార్. ఆయన ఎంపిక అవడంపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలు వెలికి తీసి, వారు ఆవిష్కరణలు చేసేలా ప్రోత్సహించి ప్రధానమంత్రి, రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డులు అందుకోవడంలో అవిశ్రాంతంగా కృషి చేస్తున్న జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపికైన గంభీరావుపేట మండలం జిల్లా పరిషత్ దమ్మన్నపేట ప్రభుత్వ పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు తాడూరి సంపత్ కుమార్‌ను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శుక్రవారం తన ఛాంబర్లో అభినందించారు. ప్రతి ఉపాధ్యాయుడు పాఠశాల సమయంలోనే కాకుండా అదనపు సమయంలో కూడా ప్రత్యేక తరగతులను నిర్వహిస్తూ పిల్లల్లో భాష, గణిత నైపుణ్యాలను పెంపొందించేలా కృషి చేయాలని, ప్రభుత్వం కేటాయించిన సెలవులను వీలైనంత తక్కువగా వినియోగించుకొని విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి అకింతభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

### మిషన్- 100 కార్యక్రమంతో..

కనీసం 100 మంది గ్రామీణ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ఆవిష్కర్తలుగా చేయాలనే సదుద్దేశంతో మిషన్– 100 అనే కార్యక్రమాన్ని సంపత్ కుమార్ కొనసాగిస్తున్నారు. ఇప్పటి వరకు 53 మంది విద్యార్థులను ఆవిష్కర్తలుగా తీర్చిదిద్దారు. ఇందులో 8 మంది విద్యార్థులు అంతర్జాతీయ స్థాయి, 16 మంది జాతీయస్థాయి బహుమతులు గెలుచుకున్నారు.

### ఇవీ ఆవిష్కరణలు..

సంపత్ కుమార్ సర్ సారథ్యంలో విద్యార్థులు గైడ్ వెల్డర్లకు ఉపయోగపడే హెల్మెట్ అనే ఆవిష్కరణ, జపాన్ దేశంలో నిర్వహించిన అంతర్జాతీయ వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైనందున రాష్ట్రపతి, ప్రధానమంత్రి వీరిని అభినందించారు. ఇద్దరు విద్యార్థులు చేసిన ఆవిష్కరణలు 2021, 2023 నందు హై రేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు దక్కించుకున్నాయి. అలాగే వీరి గైడ్ చేసిన ఆవిష్కరణలు వరుసగా నాలుగు సార్లు జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ కు ఎంపికయ్యాయి. వీరి మార్గదర్శనం లో విద్యార్థులు చేసిన ఆవిష్కరణలు ఇండియా లో నిర్వహించే అన్ని వైజ్ఞానిక ప్రదర్శనల్లో జాతీయ స్థాయికి ఎంపికవడముహావిశేషం. విద్యార్థుల కొరకు అవిశ్రాంతంగా శ్రమిస్తున్న వీరి సేవలను గుర్తించి భారత ప్రభుత్వం వీరికి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని రాష్ట్రపతి చేతులమీదుగా సెప్టెంబర్ 5న అందజేయనున్నారు. కలెక్టర్ ను కలిసిన వారిలో జిల్లా విద్యాధికారి ఎ.రమేశ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్ రావు, జిల్లా సైన్స్ అధికారి దేవయ్య పాల్గొన్నారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..

విలేకరులు కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న ప్రజానావ తెలుగు దినపత్రికలో
పని చేయుటకు జర్నలిస్టులకు ఆహ్వానం.. జర్నలిస్టుగా రాణించాలనే తపన..
వార్తా సేకరణలో నేర్పరితనం ఉన్న వారికి సదావకాశం..

రాజన్న సిరిసిల్ల జిల్లాలో
ఈ కింది మండలాలకు విలేకరులు కావలెను

1. సిరిసిల్ల ఆర్‌సి ఇన్‌చార్జి
2. సిరిసిల్ల టౌన్/రూరల్
3. వేములవాడ ఆర్‌సి ఇన్‌చార్జి
4. వేములవాడ టౌన్
5. వేములవాడ రూరల్
6. తంగళపల్లి
7. ఎల్లారెడ్డిపేట
8. ముస్తాబాద్
9. వీర్నపల్లి
10. గంభీరావుపేట
11. ఇల్లంతకుంట
12. కోనరావుపేట
13. రుద్రంగి
14. బోయినపల్లి

9676667020, 8688523585

# పారాలింపిక్స్‌లో భారత్ జోరు

- అవనీ లేఖరాకి స్వర్ణం
- మోనా అగర్వాల్‌కు కాంస్యం



**పారిస్:** పారిస్ వేదికగా జరుగుతున్న పారాలింపిక్స్‌లో భారత్ పతకాల బోణీ కొట్టింది. క్రీడల రెండో రోజు శుక్రవారం భారత్ షూటింగ్ విభాగంలో రెండు పతకాలను సాధించింది. మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఎస్‌హెచ్1లో అవనీ లేఖరా స్వర్ణ పతకం సొంతం చేసుకుంది. ఇదే విభాగంలో భారత్‌కే చెందిన మోనా అగర్వాల్ కాంస్య పతకం సొంతం చేసుకుంది. టోక్యో పారాలింపిక్స్‌లో పసిడితో మెరిసిన 22 ఏళ్ల రాజస్థాన్ అమ్మాయి అవని ఈసారి అసాధారణ ఆటతో బంగారు పతకం కైవసం చేసుకుంది. ఆరంభం నుంచే అవని అత్యంత నిలకడైన ప్రదర్శనను కనబరిచింది. ఒత్తిడి దరిచేరకుండా చూసుకుంటూ ముందుకు సాగింది. ఇదే క్రమంలో చివరి వరకు ఆధిక్యాన్ని కాపాడుకుంటూ పసిడి పతకాన్ని దక్కించుకుంది. ఫైనల్లో అవని 249.7 పాయింట్లు సాధించి స్వర్ణం దక్కించుకుంది. ఇక ఇదే విభాగంలో మరో భారత షూటర్ మోనా అగర్వాల్ మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకం సాధించింది.



### వైకల్యాన్ని అధిగమించి..


కాగా, 11 ఏళ్ల వయసులో కారు ప్రమాదానికి గురికావడంతో అవని రెండు కాళ్లు చచ్చుబడిపోయారు. దీంతో కొన్నేళ్ల వరకు అవని చదువుకే పరిమితమైంది. కానీ 2015 ఆమె కెరీర్‌ను మలుపు తిప్పింది. వేసవి సెలవుల్లో మొదట ఆర్చరీని నేర్చుకున్న అవని.. ఆ తర్వాత షూటింగ్‌కు మళ్లింది. అప్పటి నుంచి మళ్లీ వెనుదిరిగి చూడలేదు. అద్భుత ప్రతిభతో వరుసగా రెండు సార్లు ఒలింపిక్ స్వర్ణ పతకాలను సొంతం చేసుకుంది.

### మనీశ్ నర్వాల్‌కు రజతం

పురుషుల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఎస్‌హెచ్1 విభాగంలో భారత్‌కు చెందని మనీశ్ నర్వాల్ రెండో స్థానంలో నిలిచి రజత పతకం సొంతం చేసుకున్నాడు. ఈ క్రీడల్లో ఇప్పటి వరకు భారత్‌కు లభించిన నాలుగో పతకం కావడం విశేషం. ఇందులో మూడు పతకాలు షూటింగ్‌లోనే రావడం గమనార్హం. ఇక 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో మనీశ్ 234.9 పాయింట్లు సాధించాడు. ఈ క్రమంలో తృటిలో స్వర్ణం గెలుచుకునే అవకాశాన్ని చేజార్చుకున్నాడు. సౌత్ కొరియాకు చెందిన జెడి జో 237.4 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచి పసిడి పతకాన్ని సొంతం చేసుకున్నాడు. యంగ్ (చైనా)కు ఈ విభాగంలో కాంస్యం దక్కింది. కాగా, పారాలిం పిక్స్‌లో భారత్ భారీ ఆశలతో బరిలోకి దిగింది.

### ప్రీతి పాల్‌కు కాంస్యం

అథ్లెటిక్స్ విభాగంలో స్ప్రింటర్ ప్రీతి పాల్ కాంస్య పతకం గెలుచుకుంది. మహిళల 100 మీటర్ల టి35 విభాగంలో ప్రీతి మూడో స్థానంలో నిలిచి కాంస్యం దక్కించుకుంది. అద్భుత ఆటను కనబరిచిన ప్రీతి 14.21 సెకన్లలో తన రేసును ముగించింది. ఇక చైనాకు చెందిన అథ్లెట్లు తొలి రెండు స్థానాల్లో నిలిచి స్వర్ణ, రజత పతకాలు గెలుచుకున్నారు. కాగా, ఉత్తరప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్ చెందిన ప్రీతిపాల్ ఒక రైతు కుటుంబంలో జన్మించింది. పుట్టినప్పటి నుంచే ప్రీతికి శారీరక సమస్యలు ఎదురయ్యాయి. అయినా అన్ని అడ్డంకులను అధిగమిస్తూ ముందుకు సాగింది. చివరికి పారాలింపిక్స్ వంటి ప్రతిష్ఠాత్మకమైన విశ్వ క్రీడల్లో పతకం సాధించి చరిత్ర సృష్టించింది.



# అల్కరాజ్‌కు ఝలక్

- రెండో రౌండ్‌లోనే ఇంటిదారి పట్టిన స్పెయిన్ ఆటగాడు
- నెదర్లాండ్స్‌కు చెందిన 74వ ర్యాంక్ ఆటగాడిపై పరాజయం

**న్యూయార్క్:** ప్రతిష్మాత్మకమైన యూఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్‌లో పెను సంచలనం నమోదైంది. టైటిల్ ఫేవరెట్‌గా భావించిన టాప్ సీడ్ కార్లొస్ అల్కరాజ్ (స్పెయిన్) రెండో రౌండ్‌లోనే ఇంటిదారి పట్టాడు. నెదర్లాండ్స్‌కు చెందిన ప్రపంచ 74వ ర్యాంక్ ఆటగాడు బోటిక్ వాన్‌డితో జరిగిన పోరులో అల్కరాజ్ పరాజయం చవిచూశాడు. ఆసక్తికరంగా సాగిన పోరులో బోటిక్ 6-1, 7-5, 6-4 తేడాతో అగ్రశ్రేణి ఆటగాడు అల్కరాజ్‌ను మట్టి కరిపించాడు. ఆరంభం నుంచే బోటిక్ అద్భుత ఆటను కనబరిచాడు. చక్కని షాట్లతో అల్కరాజ్‌ను ఉక్కిరిబిక్కిరి చేశాడు. ఎలాంటి ప్రతిఘటన లేకుండానే తొలి సెట్‌ను దక్కించుకున్నాడు. రెండో సెట్‌లో అల్కరాజ్ కాస్త పుంజుకున్నాడు. అయితే టైబ్రేకర్ వరకు వెళ్లిన సెట్‌లో ఓటమి పాలయ్యాడు. మూడో టెస్టులోనూ బోటిక్ ఆధిపత్యం చెలాయించాడు. అల్కరాజ్‌కు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా ఆడుతూ సెట్‌తో పాటు మ్యాచ్‌ను గెలిచి మూడో రౌండ్‌కు దూసుకెళ్లాడు. ఇక మహిళల విభాగంలో మాజీ నంబర్ వన్ నవోమి ఒసాకా (జపాన్) పరాజయం పాలైంది.

చెక్ రిపబ్లిక్‌కు చెందిన కరోలినా ముచోవతో జరిగిన పోరులో ఒసాకాకు చుక్కెదురైంది. హోరాహోరీగా సాగిన పోరులో ముచోవా 6-3, 7-6తో ఒసాకాపై విజయం సాధించింది. మరో పోటీలో మాజీ నంబర్‌వన్ వోజ్నియాకి జయకేతనం ఎగుర వేసింది. మెక్సికో క్రీడాకారిణి రెనటాతో జరిగిన పోరులో వోజ్నియాకి 6-3, 6-3తో జయభేరి మోగించింది.

# రెసిడెన్షియల్ స్కూల్ తనిఖీ



**వేములవాడ, ప్రజానావ:** వేములవాడ పట్టణంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, కళాశాలను జిల్లా విద్యాధికారి రమేశ్ కుమార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదుల్లో నిత్యం విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి అన్ని పాఠ్యాంశాలు చదివించాలని ఉపాధ్యాయులకు డీఈవో సూచించారు. నేరుగా తరగతి గదిలోకి వెళ్లి పాఠ్యాంశాలు బోధిస్తున్న తీరును పరిశీలించారు. ఉపాధ్యాయులకు, విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఆఫీస్ కార్యాలయంలో హాజరు రిజిస్టర్‌ను తనిఖీ చేసి, ఎందరు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారో అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు మెనూ ప్రకారం బ్రేక్ ఫాస్ట్ ఏం పెట్టారో, మధ్యాహ్నం ఏం భోజనం తయారు చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. భోజనం తయారు చేసే గదిని పరిశీలించి, నిర్వాహకురాలితో మాట్లాడారు. మెనూ ప్రకారం భోజనం పెట్టాలని, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. పాఠశాలలో జ్వరంతో బాధపడుతున్న ముగ్గురు విద్యార్థులను పరిశీలించి, వారికి తగ్గిన వైద్యం అందించాలని ఆదేశించారు. ప్రతి సబ్జెక్టుపై అవగాహన వచ్చేలా బోధించాలని, ప్రతి ఒక్కరిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. డీఈఓ వెంట పాఠశాల ప్రిన్సిపాల్ తదితరులున్నారు.

# అధిక వడ్డీ వసూలు చేస్తే కఠిన చర్యలు

- అక్రమ ఫైనాన్స్ వ్యాపారం నడిపేవారి వివరాలను పోలీసులకు అందించాలి
- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- జిల్లావ్యాప్తంగా డైలీ ఫైనాన్స్ వ్యాపారుల దుకాణాలపై ఏకకాలంలో దాడులు



**సిరిసిల్ల/వేములవాడ, ప్రజానావ:** జిల్లాలో అనుమతులు లేకుండా డైలీ ఫైనాన్స్ నిర్వహిస్తూ సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న డైలీ ఫైనాన్స్ వ్యాపారస్తులపై శుక్రవారం జిల్లావ్యాప్తంగా పోలీసులు బృందాలుగా ఏర్పడి ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందని,డైలీ ఫైనాన్స్ పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే ఉపేక్షించేది లేదని ఎస్పీ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకొని వడ్డీలకు డబ్బులు ఇచ్చి వారి నుంచి అధిక వడ్డీ వసూలు చేస్తుండడంతో అధిక వడ్డీలు చెల్లించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, చట్ట విరుద్ధంగా, అధిక వడ్డీ రేట్లతో సామాన్యులపై దౌర్జన్యం చేస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు ప్రభుత్వ అనుమతితో చట్టపరమైన పద్ధతుల్లో ఫైనాన్స్ నిర్వహించే వారిని మాత్రమే నమ్మాలని, ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకపోయినా అక్రమ ఫైనాన్స్ వ్యాపారం నడిపేవారి వివరాలను ఎవరైనా జిల్లా పోలీస్ కార్యాలయంలో సమాచారం ఇవ్వొచ్చునని, అలాగే స్థానిక పోలీసు వారితో పాటు డయల్100 కు ఫిర్యాదు చేయాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచడంతో పాటు సమగ్ర విచారణ చేసి బాధితులకు న్యాయం చేయడం లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని ఆయన తెలిపారు. ఇదిలాఉంటే అక్రమంగా ఫైనాన్స్ నిర్వహిస్తూ అధిక వడ్డీలు వసూలు చేస్తున్న 16మందిపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయడంతో పాటు రూ.8.60 లక్షలు, 43 బ్లాంక్ చెక్కులు, 36 ప్రామిసరీ నోట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

# ముగ్గురికి జరిమానా

### సిరిసిల్ల టౌన్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ

**సిరిసిల్ల, ప్రజానావ:** సిరిసిల్ల పట్టణానికి చెందిన లింగంపల్లి అనిల్ (28) మానేరు వాగు నుంచి ఇసుక అక్రమ రవాణా చేయగా సిరిసిల్ల ఎమ్మార్వో ముందు బైండోవర్ చేసినప్పటికీ మారకుండా తిరిగి ఇసుకను అక్రమ రవాణా చేయడంతో అతడిపై సిరిసిల్ల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైనట్లు సిరిసిల్ల టౌన్ ఇన్‌స్పెక్టర్ కే. కృష్ణ తెలిపారు. దీనిపై ఎమ్మార్వో రూ.15 వేల జరిమానా విధించారు. అలాగే సుందరయ్యనగర్‌కు చెందిన బల్వీర్‌సింగ్, చంద్రంపేటకు చెందిన సంపంగి మల్లవ్వలు ఎలాంటి అనుమతి లేకుండా బెల్ట్‌షాప్ నిర్వహించడంతో పోలీసులు బైండోవర్ చేసినా మారకపోవడంతో వీరిద్దరికి ఎమ్మార్వో చెరో రూ.20వేల జరిమానా విధించారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నాడని సంజీవయ్య నగర్‌కు చెందిన తుమ్మల శివకుమార్‌ను బైండోవర్ చేయగా, మారకపోవడంతో అతడిపై ఎమ్మా ర్వో అరెస్టు వారెంట్ జారీ చేసినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. శాంతి భద్రత లకు విఘాతం కలిగించే వ్యక్తులను ముందస్తుగా బైండోవర్ చేయటం జరుగుతుందని, బైండోవర్ నందు తహసీల్దార్ నిర్దేశించిన గడువు లోగా ఏదైనా కేసు వారి మీద అయినట్టు జరిగితే బైండ్ డౌన్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

# వచ్చే నెల 30లోగా సీఎంఆర్ ఇవ్వాలి

### అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్



**ముస్తాబాద్, ప్రజానావ:** రైస్ మిల్లర్లు 2023-24 సీజన్ ఖరీఫ్ సీఎంఆర్ ఇవ్వాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. ముస్తాబాద్ లోని తిరుమల, శ్రీనివాస, నామాపూర్లోని ధనలక్ష్మి, సప్తగిరి, పోత్గల్‌లోని బాలాజీ రైస్ మిల్లులను అదనపు కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైస్ మిల్లుల్లో మిల్లింగ్, బియ్యం నాణ్యతను పరిశీలించారు. సీఎంఆర్ లక్ష్యం ఎక్కడి వరకు పూర్తి చేశారో అడిగి తెలుసుకున్నారు. అన్ని రైస్ మిల్లులకు అప్పగించిన ధాన్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో వచ్చే నెల 30 వ తేదీలోగా ఇవ్వాలని సూచించారు. డేట్ మళ్ళీ పొడగించే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేసుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వసంత లక్ష్మి, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ రజిత తదితరులు ఉన్నారు. తహసిల్దార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. ముస్తాబాద్ తహసిల్దార్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్, రిజిస్ట్రేషన్ల ప్రక్రియ, ఆఫీస్ ఆవరణ పరిశీలించారు. కార్యాలయాన్ని శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని తహసీల్దార్ సురేశ్‌కు సూచించారు. మీ సేవా దరఖాస్తులు, ధరణి పెండింగ్ అప్లికేషన్స్ త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం పలువురు రైతులతో మాట్లాడారు.

### కేజీబీవీ విద్యాలయం తనిఖీ

ముస్తాబాద్ మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్నహాఆహార పదార్థాలు నాణ్యత ఎలా ఉందో చూసి విద్యార్థులతో మాట్లాడారు. ఆఫీస్ రూమ్ లో రిజిస్టర్లు, స్టోర్ రూమ్ లో నిల్వచేసిన బియ్యం, ఆహార పదార్థాల తయారీ వినియోగించే వస్తువులను పరిశీలించారు.

# అనుమతులు లేకుండా డీజేలు నడిపితే కఠిన చర్యలు

### సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి

**సిరిసిల్ల, ప్రజానావ:** అనుమతులు లేకుండా డీజేలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని, నిబంధనలకు విరుద్ధంగా డీజే నడపడమే కాకుండా పోలీస్ విధులకు ఆటంకం కలిగించి ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేసిన ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ సిరిసిల్ల పరిధిలోని పెద్దూర్‌లో డబుల్ బెడ్ రూమ్స్ వద్ద నిబంధనలకు విరుద్ధంగా డీజేను రోడ్డు అడ్డంగా పెట్టుకొని ప్రజలకు ఇబ్బందులు కలుగచేస్తున్నారని డయల్100 కాల్ రాగానే బ్లూ కోల్ట్ సిబ్బంది అక్కడికి వెళ్లారు. డీజే ఆపమని చెప్పగా ఆపకుండా దొంతరవేణి నవీన్, దొంతర వేణి మల్లేశ్, దొంతర వేణి రంజిత్ పోలీస్ విధులకు ఆటంకం కలిగించారు. అంతేకాకుండా డయల్ 100 ట్యాబ్ ధ్వంసం చేశారు. బ్లూ కోల్ట్ సిబ్బంది ఫిర్యాదు మేరకు డీజేను సీజ్ చేసి నవీన్, మల్లేశ్, రంజిత్‌లపై కేసు నమోదు చేసి శుక్రవారం వారిని రిమాండ్‌కి తరలించినట్లు డీఎస్పీ తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా రానున్న గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో డీజేలను పెట్టి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే డీజే యజమానులతో పాటు నిర్వాహకులపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గతంలో బైండోవర్ అయిన వ్యక్తులు మళ్లీ డీజే లు నడుపుతూ రోడ్లపై అనవసరంగా న్యూసెన్స్ చేస్తే తహసీల్దార్ ముందు బైండోవర్ చేసి ఫోర్ ఫీట్ చేయించి జైలుకు పంపించడం జరుగుతుందన్నారు.


# కొత్త ఎనర్జీతో కల్కి-2 పార్ట్

## మరో ఆరు నెలల్లో షూటింగ్ ప్రారంభిస్తాం

పాన్ ఇండియా నటుడు ప్రభాస్ కథానాయకుడిగా నాగ్‌అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన తాజా బ్లాక్ బస్టర్ 'కల్కి'. వైజయంతి మూవీస్ బ్యానర్‌లో వచ్చిన ఈ చిత్రం జూన్ 27న విడుదలై సూపర్‌హిట్ అందుకోవడమే కాకుండా.. ప్రపంచవ్యాప్తంగా దాదాపు రూ.1300 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి రికార్డులను సృష్టించింది. ఇదిలావుంటే ఈ సినిమాకు సీక్వెల్ ఉందని నాగ్ అశ్విన్ ప్రకటించిన విషయం తెలిసిందే. సీక్వెల్‌ను అయితే ప్రకటించారు కానీ ఎప్పుడు మొదలుపెట్టనున్నారు అనేది మాత్రం వెల్లడించలేదు. అయితే తాజాగా కల్కి 2 సినిమా షూటింగ్‌కు సంబంధించి ఇంట్రెస్టింగ్ అప్‌డేట్‌ను పంచుకున్నారు నిర్మాతలు స్వప్నదత్, ప్రియాంకదత్‌లు. వీరిద్దరూ.. మాస్కో ఇంటర్నేషనల్ ఫిల్మ్ వీక్‌లో పాల్గొని అక్కడి మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ క్రమంలోనే మూవీ అప్‌డేట్‌ను పంచుకున్నారు. ఈ మూవీ షూటింగ్ అప్‌డేట్‌పై నిర్మాత ప్రియంకా దత్ మాట్లాడుతూ.. కల్కి 2 షూటింగ్ మరో ఆరు నెలల్లో మొదలు పెట్టనున్నట్లు చెప్పారు. ఒక్కసారి మూవీ షూటింగ్ స్టార్ట్ అయితే వరుస అప్‌డేట్‌లను ఇస్తాం అని తెలిపారు. స్వప్నా దత్ మాట్లాడుతూ.. మొదటి పార్ట్ కంటే ఈ మూవీ కోసం ఎక్కువగా ఇంట్రెస్ట్‌గా ఉన్నాం. కల్కి నుంచి చాలా నేర్చుకున్నాం. కొత్త ఎనర్జీతో కల్కి 2ను మొదలుపెట్టబోతున్నాం అంటూ చెప్పుకొచ్చింది.








# ఆ వ్యాఖ్యలు పుష్పను ఉద్దేశించి కాదు

## పవన్ వ్యాఖ్యలపై నిర్మాత రవిశంకర్ క్లారిటీ

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గత నెల బెంగళూరు పర్యటనలో ఉన్నప్పుడు అడవుల నరికివేతపై సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఇంతకుముందు సినిమాల్లో హీరోలు అడవులని కాపాడేవారు. కానీ ఈరోజుల్లో గొడ్డళ్లు పట్టుకొని, స్మగ్లింగ్ చేయడం అడవులను నరికివేయడం హీరోయిజం అయిపోయింది. నేను ఆ పరిశ్రమలో ఉన్నానని అలోచించుకుంటే అప్పుడప్పుడు బాధగా అనిపిస్తుంటుంది. ఇలాంటివి తగ్గి మళ్లీ అడవుల ప్రాముఖ్యత తెలిసేలా సినిమాలు రావాలని పవన్ కళ్యాణ్ చెప్పారు. అయితే పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు అల్లు అర్జున్‌ను ఉద్దేశించి చేసినవే అంటూ నెటిజన్లు కామెంట్లు పెట్టారు. అల్లు అర్జున్ నటిస్తున్న పుష్ప సినిమాలో గొడ్డళ్లు పట్టుకొని, స్మగ్లింగ్ చేయడం అడవులను నరికివేయడం లాంటివి ఉండడంతో కావాలని వ్యాఖ్యలు చేస్తున్నాడని అల్లు ఫ్యాన్స్ పవన్‌పై విమర్శలు గుప్పించారు. ఇదిలావుంటే తాజాగా ఈ వివాదంపై ఉస్తాద్ భగత్ సింగ్ నిర్మాత రవిశంకర్ క్లారిటీ ఇచ్చాడు. పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు అల్లు అర్జున్ ? 'పుష్ప 2'ను ఉద్దేశించి కాదని క్లారిటీ ఇచ్చారు. పవన్ అలా ఎప్పుడు మాట్లాడరని.. మెగా ఫ్యామిలీ అంతా ఒక్కటే అని చెబుతాడని చెప్పుకోచ్చాడు. ఇక ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా గురించి మాట్లాడుతూ.. ఈ మధ్యే పవన్ కల్యాణ్‌ను కలిశాను. త్వరలోనే 'ఉస్తాద్ భగత్‌సింగ్' షూటింగ్ ప్రారంభిస్తాం. వచ్చే ఏడాది జనవరి నాటికి షూటింగ్ పూర్తి చేయాలి అనుకుంటున్నాం. సెప్టెంబర్ 2 పవన్ బర్త్‌డే నాడు ఓ సర్‌ప్రైజ్ కచ్చితంగా ఉండబోతుంది అంటూ రవి శంకర్ చెప్పుకోచ్చాడు.

# పాట రాసాను.. పాడాను అంటున్న ఫరియా

శ్రీసింహా హీరోగా రానున్న చిత్రం 'మత్తు వదలరా 2' రితేశ్ రానా దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ కామెడీ ఎంటర్‌టైనర్‌లో ఫరియా అబ్దుల్లా కీలక పాత్రలో కనిపించనున్నారు. సెప్టెంబర్ 13న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. ఈనేపథ్యంలో తాజాగా దీని టీజర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈసందర్భంగా మీడియాతో మూవీ టీమ్ ముచ్చటించింది. 'నేను వర్క్ చేసిన టీమ్‌లలో ఇది బెస్ట్. షూటింగ్ చాలా సరదగా జరిగింది. ఈ సినిమా కోసం నేను ఓ పాట రాశాను. దాన్ని నేనే పాడి కొరియోగ్రఫీ చేశాను. కొత్తగా ఉ ంటుంది. ఎంజాయ్ చేస్తారు' అని ఫరియా అన్నారు. 'మత్తు వదలరా'తో నేను ఇండస్ట్రీకి వచ్చాను. 5 ఏళ్ల తర్వాత దాని సీక్వెల్‌కు వర్క్ చేయడం చాలా ఆనందంగా ఉంది. ఇలాంటి సినిమాలు తక్కువగా వస్తుంటాయి. ఫస్ట్ పార్ట్‌కు థియేటర్‌లోనే కాకుండా ఓటీటీలోనూ మంచి ఆదరణ లభించింది. దీని సీక్వెల్‌ను అలానే ఆదరిస్తారని ఆశిస్తున్నా' అని కాలభైరవ చెప్పారు. మొదటిభాగం అంచనాలకు మించి విజయం సాధించిందని శ్రీసింహా ఆనందం వ్యక్తంచేశారు.



# టాప్ ట్రెండింగ్‌లో శ్రీలీల

శ్రీలీల టాలీవుడ్‌లో కాసింత బ్రేక్ తీసుకున్నది బాలీవుడ్‌లో దూసుకుపోవడానికే అనే మాట నిన్న మొన్నటిదాకా వైరల్ అయింది. ఇప్పుడు దాంతో పాటు సౌత్ ఆడియన్స్ ని ఖుషీ చేసే ఇంకో కబురు కూడా వినిపిస్తోంది. రష్మిక అండ్ కృతి శెట్టి పేర్లు కూడా ఇప్పుడు శ్రీలీల హ్యాష్‌ట్యాగ్‌తో కలిపి వైరల్ అవుతున్నాయి. అతి కొద్ది సమయంలో సౌత్‌లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకున్నారు రష్మిక మందన్న. ఇప్పుడు నార్త్ లోనూ ఈ భామకు భారీ డిమాండ్ ఉంది. సో... అబ్వియస్‌గా సౌత్ హీరోయిన్లకు ఇన్‌స్పిరేషన్‌గా మారిపోయారు రష్మికమందన్న. ఇప్పుడు శ్రీలీల కూడా ఈమె రూట్లోనే ట్రావెల్ చేస్తున్నారా.? కెరీర్ బిగినింగ్‌లో స్టార్ హీరోలతో వరుసగా అవకాశాలు అందిపుచ్చుకున్నారు శ్రీలీల. ఏ పండగ వచ్చినా శ్రీలీల ఉ ండాల్సిందే అన్నంత జోరు కనిపించింది. లు ఆ రేంజ్‌లో విడుదలయ్యే సరికి, కాసింత స్పీడు తగ్గించారు శ్రీలీల. బాలీవుడ్ కోసమే ఈ నిర్ణయం తీసుకున్నారన్న టాక్ స్ప్రెడ్ అయింది. శ్రీలీల బాలీవుడ్‌లో నటించబోయే అక్టోబర్ నుంచి స్టార్ట్ అవుతుంది. దాంతో పాటు ఆమె కృతి శెట్టిని కూడా ఫాలో అవుతున్నారనే టాక్ వినిపిస్తోంది. టాలీవుడ్‌లో కాసిన్ని ఫ్లాపులు రాగానే, వెంటనే కోలీవుడ్ వైపు చూశారు కృతి శెట్టి. ఇప్పుడు శ్రీలీల కూడా కోలీవుడ్‌లో ప్రాజెక్టులు ఒప్పుకున్నారనే మాట వైరల్ అవుతోంది. సెట్స్ మీద ఒకటికి మూడు తెలుగు లున్నాయి.అక్టోబర్ నుంచి బాలీవుడ్ మూవీ స్టార్ట్ అవుతుంది. ఇటు కోలీవుడ్ అఫిషియల్‌గా అనౌన్స్ అయితే మళ్లీ మిస్ లీల ఫార్మ్ లోకి వచ్చేసినట్టే అంటూ ఖుషీ అవుతున్నారు ఫ్యాన్స్.

# కొనసాగుతున్న హైడ్రా దూకుడు



**ఫిర్యాదుల ఆధారంగా వివరాల సేకరణ**
**ఆక్రమణలు గుర్తించి నోటీసులు**
**అవసరమైతే వెంటనే కూల్చివేతలు**

**హైదరాబాద్, ప్రజానావ:** హైడ్రా దూకుడు కొనసాగుతోంది. ఆక్రమణలు గుర్తించి నోటీసులు జారీ చేస్తున్నారు. ఎక్కడిక్కడ అధికారుల నుంచి సమాచారం తెప్పించుకుంటున్నారు. ఫిర్యాదులపైనా విచారణ చేస్తున్నారు. పూర్తిస్థాయి సమాచారంతో రంగంలోకి దిగుతున్నారు. ఆక్రమణదారులకు నోటీసులు ఇచ్చి ముందుకు సాగుతున్నారు. రామ్‌నగర్‌లో కాల్వ ఆక్రమణలను కూల్చేశారు. జాన్వాడపై పూర్తిస్థాయి నివేదిక కోసం ఎదురు చూస్తున్నారు. హిమాయత్ సాగర్‌లో ఆక్రమణలపైనా నివేదిక తెప్పించుకున్నారు. దుర్గం చెరువులో ఆక్రమణలపై కొరడా ఝుళిపించారు. ఇందులో ఉన్నవారికి నోటీసులు ఇచ్చారు. ఇలా ఎక్కడి నుంచి ఫిర్యాదులు వచ్చినా స్వీకరిస్తున్నారు. ప్రజలు కూడా ఆక్రమణలపై తమవద్ద ఉన్న సమాచారం చేరవేస్తున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని 13 చెరువుల ఫుల్ ట్యాంక్ లెవల్(ఎఫ్‌టీఎల్), బఫర్ జోన్‌లలో నిర్మాణాలపై చర్యలు తీసుకుని, వాటిని తొలగించాలన్న హైకోర్టు ఆదేశాల మేరకు రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల అధికారులు ఈ నెల మూడో తేదీ నుంచి నిర్మాణదారులు, సంస్థల ప్రతినిధులకు తాఖీదులు జారీ చేస్తున్నారు. వారం రోజుల నుంచి నెల రోజుల్లోపు నిర్మాణాలను ఖాళీ చేయని పక్షంలో తామే కూల్చేస్తామని వాటిలో పేర్కొంటున్నారు. శేరిలింగంపల్లి మండలంలోని దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లలో అధికంగా నిర్మాణాలున్నట్టు అధికారులు గుర్తించారు. వీటిలో కొన్ని నిర్మాణాలు పలువురు సివిల్ సర్వీస్ అధికారుల పేరుపై ఉన్నాయి. ఐఆర్ఎస్ అధికారి చంద్రశేఖర్, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంతో పాటు మరికొందరు సినీ ప్రముఖుల నివాసాలు ఉన్నాయి. సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డికి మాదాపూర్‌లోని అమర్ కో-ఆపరేటివ్ సొసైటీలో నివాసం ఉంది. వీటితో పాటు మాదాపూర్ పరిధిలోని అమర్ కో-ఆపరేటివ్ సొసైటీ, కావూరి హిల్స్, నెక్టార్ గా÷-డ్గ÷న్ కాలనీ, డాక్టర్స్ కాలనీలో పలు నిర్మాణాలకు తాఖీదులు జారీ చేశారు. చెరువుల ఎఫ్‌టీఎల్‌లు, బఫర్ జోన్లలో ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల అధికారులు సంయుక్త సర్వేలు చేశారు. మాదాపూర్‌లోని దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ల పరిధుల్లో చాలామంది బహుళ అంతస్తులు నిర్మించారని గుర్తించారు. కొందరు జీప్లస్3, మరికొం దరు డూప్లెక్స్ ఇళ్లు నిర్మించారు. ఇంకొందరు మాత్రం ఎలాంటి నిర్మాణాలు చేపట్టకుండా ఖాళీగా వదిలేశారు. దుర్గం చెరువుతో పాటు గంగారం చెరువు, పెద్ద చెరువు, నల్లగండ్ల చెరువు, ఉప్పల్‌లో నల్లచెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ల పరిధుల్లోనూ ఈ తరహా నిర్మాణా లే ఉన్నట్టు రెవెన్యూ అధికారులు గుర్తించారు. ఒక చెరువులో ఆక్రమ ణలు లేవని ప్రాథమికంగా గుర్తించారు. శేరిలింగంపల్లి మండల పరిధిలో దుర్గం చెరువు సహా ఐదు చెరువులు ఉన్నాయి. వీటి ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ల పరిధుల్లో 340 కట్టడాలు ఉన్నాయని సర్వేల్లో నిర్ధారించాం. వాటి వివరాలను హైకోర్టుకు రెండు నెలల క్రితం సమర్పించాం. ఆయా నిర్మాణాలను తొలగించేందుకు నిర్మాణదారుల కు తాఖీదుల్లో గడువు ఇవ్వాలని కోరుతూ తహసీల్దార్లకు హైకోర్టు అదనపు అడ్వొకేట్ జనరల్ ఈ నెల 2న లేఖ రాశారు. ఈ లేఖలో పేర్కొన్న అంశాల ఆధారంగా ఆగస్టు 3న 240 మంది నిర్మాణ దారులు, సంస్థల ప్రతినిధులకు తాఖీదులు ఇచ్చాం. మరో 72 కట్టడాలను గుర్తించి.. వాళ్లకూ వివరణ ఇవ్వాలని కోరారు. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్‌లో సీఎం సోదరుడు తిరుపతిరెడ్డి నివాసం ఉందని నోటీసు జారీ అయింది. దుర్గం చెరువు సమీపంలోని అమర్ కో-ఆపరేటివ్ సొసైటీలో తాను కొనుగోలు చేసిన ఇల్లు బఫర్ జోన్‌లో ఉంటే కూల్చివేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుప తిరెడ్డి అన్నారు. కూల్చివేసే ముందు కొంత సమయమిస్తే సామగ్రి తీసుకొని బయటకు వెళ్తాను. భారాస నాయకులు నా ఇంటి గురించి రాజకీయం చేస్తున్నారు. నేను ఇక్కడ ఉన్నాను కాబట్టే.. కాలనీవాసులందర్నీ సమస్యలో ఇరికించే ప్రయ త్నం చేస్తున్నారని ఆయన అన్నారు. మరోవైపు హైద రాబాద్ హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అస్సెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ హైడ్రా మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన అధికారులపై క్రిమినల్ కేసులకు సిద్ధమైంది. ఆరుగురు అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సైబరాబాద్ కమిషనర్‌కు హైడ్రా సిఫారసు చేసింది. జీహెచ్ఎంసీ చందానగర్ డిప్యూటీ కమిషనర్‌తో పాటు హెచ్ఎండీయే అసిస్టెంట్ ఎ÷-లానింగ్ ఆఫీసర్, నిజాంపేట మున్సిపల్ కమిషనర్, సర్వేయర్ సహా బాచుపల్లి తహసీల్దార్‌పై కేసు నమోదు చేయాలని నిర్ణయించారు. బాచుపల్లి ఎర్రకుంటలో ఇటీవల అక్రమంగా నిర్మిస్తున్న మూడు భవనాలను హైడ్రా నేలమట్టం చేసింది. ఆ భవనాలపై స్థానికుల నుంచి వరుసగా ఫిర్యాదులు అందినా పట్టించుకోలేదని అధికారులపై అభియోగాలు ఉన్నాయి. ఆధారాలతో సహా సమర్పించినా పక్కనపెట్టేశారని హైడ్రా దృష్టికి వచ్చింది. స్థానికుల ఫిర్యాదులను, అధికారులపై అభియో గాలను పరిశీలించిన రంగనాథ్.. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న అక్రమ కట్టడాలను నేలమట్టం చేశారు. ఇప్పుడు వాటికి అనుమ తులు ఇచ్చిన అధికారులపై కేసులు నమోదు చేయాలని సిఫారసు చేశారు. వీరితోపాటు గండిపేట వద్ద ఖానాపూర్, చిల్కూరులోని అక్రమ నిర్మాణాలకు సంబంధించి సూపరింటెండెంట్ పై కూడా చర్యలు తీసుకునేందుకు హైడ్రా ప్రభుత్వానికి సిఫారసు చేసింది. అక్రమ నిర్మాణదారులకే కాదు.. నిబంధనలకు నీళ్లొదిలిన అధికారు లకూ హైడ్రా సెగ తగిలింది. చెరువులను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను హైడ్రా పెద్దఎత్తున కూల్చివేయిస్తున్న విషయం తెలిసిందే. అయితే కూల్చివేతలు చేపట్టిన ప్రాంతాల్లో నాటి నుంచి విధులు నిర్వహించిన సంబంధిత అధికారుల వివరాలను సేకరిస్తున్నట్టు సమాచారం. ఇప్పటివరకు 18 ప్రాంతాల్లో చిన్నా పెద్దవి కలిపి సుమారు 200కి పైగా నిర్మాణాలు కూల్చివేసినట్లు అధికారుల సమాచారం. 50 ఎకరాల వరకు ప్రభుత్వ, చెరువుల భూములను పరిరక్షించినట్లు హైడ్రా అధికారులు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. ఆయా ప్రాంతాల్లో జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, రెవెన్యూ అధికారుల పాత్రపై అధికారులు ఆరా తీస్తున్నారు. పలుచోట్ల చాలామంది చెరువులను ఆక్రమించుకుని భారీ నిర్మాణాలు చేపట్టిన విషయం ప్రభుత్వానికి తెలియంది కాదు. పర్యవేక్షణ అధికారులు తమకు కేటాయించిన ప్రాంతాల్లో చేపడుతున్న నిర్మాణాలు నిబంధనల మే-రకు జరుగుతున్నాయా? లేదా? అన్నది తనిఖీ చేయాల్సి ఉంటుంది. అనుమతులు లేని పక్షంలో కూల్చివేతలు చేపట్టాలి. పర్యవేక్షణ అధికారులే కాదు ప్రతి విభాగంలోని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు కూడా నిర్మాణాలపై ఓ కన్నేసి ఉంచాల్సిన బాధ్యత ఉంది. కొన్ని ప్రాంతాల్లో సర్వే నంబర్లు వేరుగా వేసి నిర్మాణ అనుమతులు తీసుకున్నట్లు కూడా హైడ్రా అధికారులు గుర్తించారు.




# ఆందోళన కలిగిస్తున్న మంకీ పాక్స్

**• పాశ్చాత్య దేశాల్లో పెరుగుతున్న కేసులు • అప్రమత్తం అయిన భారత ప్రభుత్వం**

**న్యూఢిల్లీ:** కరోనా పీడ వదిలిందనుకుంటే ఏదో ఒక మాయదారి రోగం దాపురిస్తోంది. తాజాగా ఇప్పుడు మంకీ పాక్స్ భయం పుట్టిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో ఎంపాక్స్ కేసులు పెరుగుతున్నాయి. దీంతో ఆరోగ్య నిపుణులు సైతం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎంపాక్స్ విజృంభణ నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ రెండోసారి హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించింది. ఆ తర్వాత ఎంపాక్స్ కొత్త స్ట్రెయిన్, క్లాడ్ ఐబీ గుర్తించారు. ఇదే కేసుల పెరుగుదలకు దారితీసి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. మధ్య, పశ్చిమ ఆఫ్రికా దేశాల్లో జూనోటిక్ వైరల్ కేసులు భారీగా పెరుగుతున్నాయి. ప్రస్తుతం కాంగో దేశంలో ఎంపాక్స్ కేసులు ఎక్కువగా కనిపిస్తున్నాయి. వైరస్ సోకిన వారి సంఖ్య ఇటీవల భారీగా పెరిగింది. కాంగో ఆరోగ్యశాఖ మంత్రి రోజర్ కంబా ప్రకటన ప్రకారం.. ఇప్పటి వరకు 18వేల మందికిపైగా కేసులు రికార్డయ్యాయి. ఇందులో కనీసం 610 మంది ప్రాణాలు కోల్పోయినట్లు ప్రకటించారు. విస్తరిస్తున్న వైరస్ మధ్య ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎంపాక్స్ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించింది. వైరస్ ప్రధానంగా లైంగిక సంబంధాలు, వైరస్ సోకిన వ్యక్తులకు దగ్గరగా ఉండ డం, రోగులు వాడిన దుస్తులు వాడడం వల్ల వైరస్ సోకుతుందని నిపుణులు సూచించారు. కాంగోతో సహా అనేక దేశాల్లో కొత్త ఎంపాక్స్ స్ట్రెయిన్‌పై అధ్యయనం చేస్తున్న శాస్త్రవేత్తలు వైరస్ ఊహించినదానికంటే చాలా వేగంగా వ్యాప్తి చెందుతుందని, రూపంలోనూ మార్పులు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. అయితే, వైరస్‌ను సరిగ్గా ట్రాక్ చేసేందుకు అనువైన సౌకర్యాలు లేకపోవడం, వైరస్ తీవ్రత, వ్యాప్తి చెందుతున్న మార్గాలు వంటి ఎన్నో తిలయని విషయాలు ఉన్నాయని.. వీటన్నింటిపై మరోసారం అధ్యయనం నిర్వహించాల్సిన అవసరం ఉందని శాస్త్రవేత్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు. నైజీరియాలోని డెల్టా యూనివర్సిటీ హాస్పిటల్‌లో ఇన్ఫెక్షియస్ డిసీజ్ స్పెషలిస్ట్, ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎంపాక్స్ ఎమ్జ్గ÷న్సీ కమిటీ చైర్మన్ డాక్టర్ డిమి ఒగోయినా మాట్లాడుతూ ఆఫ్రికాలో ఎంపాక్స్‌పై ఆందోళన వ్యక్తం



చేశారు. వైరస్ వ్యాప్తి పెరుగుతోందన్న ఆయన.. వైరస్‌ను పూర్తిగా అర్థం చేసుకోలేదన్నారు. వైరస్ పరివర్తన, కొత్త స్ట్రెయిన్‌లపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మరో వైపు అమెరికా, స్వీడన్, థాయ్‌లాండ్‌లో అనేక కేసులు పెరుగుతున్నాయి. పెరుగుతున్న ఎంపాక్స్ ముప్పు నేపథ్యంలో భారత్ అప్రమత్తమైంది. వైరస్‌ను ఎదుర్కొనేందుకు చర్యలు చేపట్టింది. అనుమానిత కేసులను గుర్తిస్తే చికిత్స అందించేందుకు ప్రత్యేకంగా ఆసుపత్రుల్లో ఏర్పాటు చేసింది. ఎంపాక్స్ కేసులను గుర్తించేందుకు, సరైన చికిత్స అందించేందుకు ఆరోగ్య నిపుణులకు కేంద్రం శిక్షణ కార్యక్రమాలను సైతం ప్రారంభించింది. అయితే, భారత్‌లో ఇప్పటి వరకు కేసులు నమోదు కాకపోవడం ఊరటనిచ్చే విషయం

# గెలిస్తే మహిళలకు ఐవిఎఫ్ చికిత్స ఉచితం

**అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ హామీ**

**వాషింగ్టన్:** రెండోసారి అధ్యక్ష పదవి కోసం పోటీ పడుతున్న రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. తాను గెలిస్తే మహిళలకు ఉచిత ఐవీఎఫ్ చికిత్సను అందించాలని అనుకుంటున్నట్లు తెలిపారు. దీన్ని ఎలా అమలు చేయనున్నారు? నిధులను ఎలా సమకూరుస్తారనే వివరాలను మాత్రం వెల్లడించలేదు. 'ట్రంప్ పాలనలో ఈ చికిత్సకు సంబంధించిన అన్ని ఖర్చులను ప్రభుత్వమే చెల్లిస్తుంది. లేదా మీ బీమా కంపెనీ తప్పనిసరిగా చెల్లించాల్సి ఉంటుంది' అని మిషిగన్‌లో గురువారం జరిగిన ఓ కార్యక్రమంలో ప్రకటించారు. ఈ చికిత్స అత్యంత ఖర్చుతో కూడుకొన్నది. అమెరికాలో ఒక దఫాకు పదివేల డాలర్ల వరకు ఖర్చవుతుందని అంచనా. ఈ చికిత్స ఫలవంతమయ్యే అవకాశాలు తక్కువగా ఉన్నందున పలు దఫాల్లో తీసుకోవాల్సి రావొచ్చు. 1973లో రో వర్సెస్ వేడ్ కేసులో అనివార్య పరిస్థితుల్లో గర్భవిచ్ఛిత్తి చేయించుకునే హక్కు మహిళలకు ఉందని అమెరికా సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. అదే అత్యున్నత న్యాయస్థానం ఆ తీర్పును కొట్టివేస్తూ గత ఏడాది మరో తీర్పు చెప్పింది. ఈ నేపథ్యంలో గర్భవిచ్ఛిత్తి విధానంపై ట్రంప్ కొంతకాలంగా భిన్నస్వరాలు వినిపించారు. చివరకు ఈ అంశాన్ని రాష్ట్రాలకు వదిలేయాలని ప్రతిపాదించారు. దీంతో ఈ విషయంపై ట్రంప్‌ను ఉద్దేశించి డెమోక్రాట్లు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ తరుణంలో తాజా ప్రకటన రావడం గమనార్హం. సంతానలేమితో బాధపడుతున్న ఎంతోమందిని కృత్రిమ గర్భధారణ పద్ధతులు ఆదుకుంటున్నాయి. సంతాన భాగ్యాన్ని ప్రసాదిస్తున్నాయి. వీటిల్లో ఎక్కువగా వాడకంలో ఉన్నది ఐవీఎఫ్ పద్ధతే. ప్రయోగశాలలో అండాన్ని, శుక్రకణాలను ఫలదీకరణ చెందించి, అభివృద్ధి చెందిన పిండాన్ని మహిళల గర్భసంచిలో ప్రవేశపెట్టటం దీనిలోని కీలకాంశం. దీంట్లో వెంటనే గర్భం వస్తుందని, సంతానం కలుగుతుందని చాలామంది భావిస్తుంటారు. నిజానికి అందరికీ తొలిసారే సంతానం కలగకపోవచ్చు. రెండు మూడు సార్లూ ప్రయత్నించాల్సి రావొచ్చు. కొందరికి సఫలం కాకపోవచ్చు కూడా. అందుకే ఈ చికిత్స చాలా ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. ఇకపోతే డెమోక్రటిక్ అధ్యక్ష అభ్యర్థి కమలా హ్యారిస్.. సీఎన్ఎన్ మీడియాకు




ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ ఇంటర్వ్యూపై రిపబ్లికన్ నేత డోనాల్డ్ ట్రంప్ స్పందించారు. కమలా హ్యారిస్ ఇంటర్వ్యూ బోరింగ్‌గా ఉన్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. మీడియా వేసిన ప్రశ్నలకు ఆమె సరైన సమాధానాలు ఇవ్వలేదన్నారు. సోషల్ మీడియా ట్రుత్ ద్వారా ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. హ్యారిస్ విలువల మారలేదన్నారు. కమలా ఇచ్చిన వాగ్దానాలతో అమెరికా వేస్ట్‌ల్యాండ్‌గా మారుతుందని ఆయన ఆరోపించారు. కమలా హ్యారిస్‌తో చర్చించేందుకు ఆసక్తిగా ఉన్నట్లు ట్రంప్ తెలిపారు. మిచిగన్‌లో జరిగిన సభలోనూ ట్రంప్ మాట్లాడారు. హ్యారిస్‌ది ఫ్లాప్ షో అని విమర్శించారు.



విద్యుత్ స్తంభం నుంచి నేరుగా అక్రమ విద్యుత్ కనెక్షన్

ప్రజానావ స్పెషల్ ఫోకస్

## తాజా మాజీ

# పవర్ దొంగలు!



చెక్కపల్లి రోడ్డులో నిర్మితమవుతున్న నూతన రైస్‌మిల్లు


- పరిశ్రమలకు అక్రమంగా విద్యుత్ వినియోగం
- ఆరు నెలలుగా సాగుతున్న తంతు
- విద్యుత్ చౌర్యానికి సెస్ పాలకుల సహకారం?
- సహకరించాలంటూ అధికారులకు హుకుం
- మాజీ ఎంపీపీ రైస్ మిల్లు నిర్మాణానికి అక్రమంగా విద్యుత్
- అవినీతి చర్యకు పార్టీలకతీతంగా నాయకుల మద్దతు
- ప్రజానావ దినపత్రికకు స్థానికుల ఫిర్యాదు

వేములవాడలో విద్యుత్ చౌర్యం పెచ్చుమీరుతోంది! ఆర్థిక బలం.. అధికార బలం ఉంటే చాలు అంటూ చోటామోటా నాయకులు తప్పుడు పనులను దర్జాగా చేస్తున్నారు! వేములవాడలో వాణిజ్య, వ్యాపార, గృహ నిర్మాణాల విషయంలో ఇష్టారాజ్యంగా విద్యుత్ చౌర్యం జరుగుతుండగా, సాక్షాత్తు సహకార విద్యుత్ సరఫరా సంఘం (సెస్) పాలకులే దగ్గరుండి 'సహకారం' అందిస్తున్నారనే ఆరోపణలున్నాయి! అధికారులు.. సిబ్బందికి సైతం అటు పక్కకు వెళ్లొద్దు అంటూ హుకుం జారీ చేసినట్లు తెలుస్తోంది! దీంతో ఉద్యోగులు సైతం ఏమీ చేయలేక వైట్ కాలర్ ఒత్తిడికి తలొగ్గి తప్పు జరుగుతున్నా తప్పదంటూ సామాన్యుల వైపు చూపు మరల్చుతున్నారు. మూడు రోజుల క్రితం 'ప్రజానావ' దిన పత్రికలో ప్రచురితమైన 'అధికారికంగా విద్యుత్ చౌర్యం' అనే కథనాన్ని ప్రచురితం చేసి వాస్తవాలను బహిర్గతం చేయడం పట్ల మంచి స్పందన లభించింది. ఇలాంటి సంఘటనలు వేములవాడలో మరికొన్ని జరుగుతున్నాయంటూ మా కార్యాలయానికి ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ఓ తాజా మాజీ ప్రతినిధి" బండా'రం బయటపడింది! తన రైస్ మిల్లు నిర్మాణంలో అక్రమంగా విద్యుత్ లైన్లను ఏర్పాటు చేసి నిర్మాణ పనులు కొనసాగిస్తున్నారు. వ్యవసాయ క్షేత్రాల నుంచి త్రీఫేస్ విద్యుత్ కనెక్షన్ను ఏర్పాటు చేసి నిర్మాణ పనులను నిర్భయంగా చేపడుతున్నారు!

– వేములవాడ, ప్రజానావ







విద్యుత్ మీటర్ లేకుండా నే నేరుగా కనె క్షన్లు ఇచ్చిన దృశ్యాలు

### సెస్ డైరెక్టర్ సహకారంతోనే..

వేములవాడ పట్టణం నుంచి చెక్కపల్లి గ్రామానికి వెళ్లే మార్గంలో వేములవాడ రూరల్ ఎంపీపీ బండ మల్లేశం నూతనంగా రైస్ మిల్లు నిర్మాణం చేపట్టారు. సుమారు ఆరు నెలల నుంచి ఈ పనులు జరుగుతున్నాయి. ఈ నిర్మాణానికి విద్యుత్ వినియోగం కీలకం. కానీ తమకున్న పలుకుబడితో స్థానిక సెస్ డైరెక్టర్ సహకారంతో అక్రమంగా విద్యుత్ కనెక్షన్‌ను తగిలించి విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నారు. వాణిజ్య అవసరాల కోసం అక్రమంగా విద్యుత్ వినియోగిస్తున్నా అధికారులు మాత్రం అటు పక్కకు వెళ్లలేని పరిస్థితి ఉందంటూ స్థానికులు చెబుతున్నారు. శుక్రవారం ఈ విద్యుత్ చౌర్యం సమాచారంపై 'ప్రజానావ' బృందం అక్కడికి వెళ్లగా అక్రమ కనెక్షన్లు కళ్లకు కట్టినట్లు కనిపించాయి. అక్కడున్న కార్మికులు మాత్రం విద్యుత్ కనెక్షన్ కోసం దరఖాస్తు పెట్టామని, త్వరలో వస్తుందంటూ దర్జాగా అక్రమ విద్యుత్ 'బండా'రాన్ని సమర్థించడం కొసమెరుపు.

### 'పవర్'తోనే పనులు..

రాజకీయ పలుకుబడి ఉండడం.. తాజా మాజీ ప్రతినిధులు కావడంతో తమకున్న 'పవర్'తో ఇష్టారాజ్యంగా తమ పనులను చక్కబెడుతున్నారు. గతంలో వేములవాడ పట్టణంలో విద్యుత్ మీటర్ల ట్యాంపరింగ్ విషయం ఉమ్మడి జిల్లా స్థాయిలో సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం 'అంతకు మించి' అనే స్థాయిలో విద్యుత్ చౌర్యం జరుగుతుంది. పార్టీల మధ్య వైరుధ్యాలు ఉన్నా నాయకులు మాత్రం పరస్పరం సహకరించుకోవడం వల్లే వేములవాడలో విద్యుత్ చౌర్యం మూడు పువ్వులు.. ఆరు కాయలుగా కొనసాగుతోందన్న ప్రచారం జోరుగా వినిపిస్తోంది.



## ఎమ్మెల్యే దృష్టి సారించాలి

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం కీలకం. ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడం కోసం ప్రభుత్వం కృషి చేస్తున్న నేపథ్యంలో ఇలాంటి విద్యుత్ చౌర్యం పై స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. సామాన్యుల పట్ల కఠినంగా వ్యవహరించే అధికారులు వైట్ కాలర్ అక్రమార్కుల పట్ల మరింత కఠినంగా వ్యవహరించాలని ప్రజలు కోరుతున్నారు.




అధికారికంగా విద్యుత్ చౌర్యం!
- 8 నెలలుగా చలామణి
- నూతన భవన నిర్మాణానికి దొంగతనంగా విద్యుత్ వినియోగం
- విద్యుత్ చౌర్యానికి వేములవాడ 'సెస్' అధికారుల సహకారం
- 'పవర్' శాఖలో పవర్ ఫుల్ లీడర్లు

ఈ నెల 28న ప్రజానావ ప్రచురించిన కథనం

## ప్రజానావ కథనానికి స్పందన

# విద్యుత్ చౌర్యంపై చర్యలు

- 4 నెలలుగా అక్రమంగా విద్యుత్ వాడుతున్నట్లు గుర్తింపు
- రూ. 8,249 ల జరిమానాతో పాటు కేసు నమోదు

గృహ నిర్మాణ అవసరం కోసం విద్యుత్ స్తంభాలకు అక్రమంగా విద్యుత్ తీగలు తగిలించి విద్యుత్ చౌర్యానికి పాల్పడిన వ్యక్తిపై సెస్ అధికారులు చర్యలు తీసుకున్నారు. గృహ యజమాని ఆయాచితుల రాధపై సెస్ విద్యుత్ చౌర్యం కింద కేసు నమోదు చేశారు. అంతేకాకుండా గత నాలుగు నెలలుగా విద్యుత్ చౌర్యం చేసినట్లు గుర్తించామని, ఇందుకు రూ. 8,249 జరిమానా విధించినట్లు సెస్ వేములవాడ టౌన్ ఏఈ సిద్ధార్థ తెలిపారు.

– వేములవాడ, ప్రజానావ



Printed, Published and Owned by Adula Thirupathi, Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2-5-23, Mudhiraj street, Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi.** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. RNI NO: TELTEL/2023/87657